Regd N. H.45 Estd: 1925
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 212
పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శుక్రవారం
9—9—1955

తెలంగాణ జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

100466
9.9.55

మాస్కోకు అడినోవర్ రాక

మాస్కో, సెప్టెంబర్ 8
పశ్చిమజర్మనీ చాన్సెలర్ కొనార్డ్ అడినోవర్ యీవేళ రష్యా పర్యటనకై ఇక్కడికివచ్చారు- రష్యా, పశ్చిమ జర్మనీలమధ్య సామ్రాజ్యసంబంధాలకు రేపక్కడ ప్రారంభమయ్యేచర్చలు దోహదపడగలవని ఆయనఅన్నారు- రష్యాప్రధాని బుల్గానిన్, విదేశాంగమంత్రి మాలటోవ్ ఆయన్ని ఆహ్వానించారు. పైకి గౌరవ వందనం స్వీకరించి అడినోవర్ జర్మనీప్రతినిధివర్గానికి కేటాయించిన సోవియట్ కారాలోటల్‌కు వెళ్ళారు- (యు. పి. ఐ)

ఎ.ఐ.సి.సి. గోవా తీర్మానంవల్ల పాలసీలోవచ్చినమార్పేమీలేదు

నిజామాబాద్ రామగుండం రైల్వేలైను

పరిశీలనజరపాలని రైల్వేబోర్డు ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8
సెంట్రల్‌రైల్వేలోనిజామాబాదునుంచి రామగుండం జానికి 108 మైళ్ళ పొడవుల కొత్త బ్రాడ్‌గేజ్‌రైలుమార్గాన్ని నిర్మించడానికి ప్రయాణీకుల రద్దీ ఎంత వరకు వుంటుందో నిర్ణయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రైల్వేబోర్డు ఉత్తర్వు చేసింది.

ఈరైలుమార్గం నిర్మించబడితే హైద్రాబాదు రాష్ట్రంలోని ముఖ్య ప్రాంతాలకు లాకపోకల సౌకర్యంఏర్పడడమేగాక, బొగ్గు గనులప్రాంతంనుంచి సిమెంటు మీటర్ గేజ్ మార్గాన్ని చేరడానికి అవకాశం ఏర్పడుతుంది.

గోవాసమస్య మనరాజ నీతిజ్ఞతకు అగ్నిపరీక్ష

బొంబాయిలో శ్రీ కృష్ణమీనన్ వివరణ

బొంబాయి, సెప్టెం 8
"ఎ. ఐ. సి. సి. తీర్మానం వల్లనే గోవన్లు పరాయివారు కాలేదు. భారత భూభాగంలోనిదైనా గోవా యూనియన్ ప్రాంతం కాకుండా ఉన్నప్పటినుండీ గోవన్లపరిస్థితి అటువంటిదే' అని భారత ప్రత్యేక రాయబారి శ్రీ వి. కె- కృష్ణ మీనన్ నేడిక్కడ విద్యార్థుల సభలో మాట్లాడుతూ అన్నారు.

బొంబాయి పి. ఇ. సి, అధ్వర్యాన ఏర్పాటైన విద్యార్థుల సభలో మాట్లాడుతూ శ్రీ మీనన్ గోవా సమస్యను విస్తృతదృష్టితో ఆలోచించాలన్నారు. పోర్చుగీసు ప్రభుత్వంతో సహకార నిరాకరణ విధానాన్ని అనుసరిస్తున్న భారతప్రభుత్వ నాయకుని విమర్శించినందువల్ల గోవావిముక్తి ఆలస్యమవుతూ శ్రీమీనన్ ప్రస్తుత భారత విధానంవల్ల పోర్చుగీసువారు కాదుగదా మరెవ్వరూకూడా రెచ్చిపోవాలనే పైకి ఎలా ఉన్నా లోని అగ్నిని ఎవ్వరూ ఆర్పలేరనీ అన్నారు.

గోవాసమస్య భారతీయ రాజనీతిజ్ఞతకు అగ్ని పరీక్షవంటిదనీ ఇప్పటివరకు ప్రజా సహకారంతో ఇందు నెగ్గుతూవస్తున్నామనీ మీనన్ అన్నారు. నాటోరాజ్యాలు ఏవీ కూడా గోవా సమస్యలో కలుగజేసుకోవాలనలేదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో పాకిస్థాన్ సత్యాగ్రహం చేస్తుందనే భయంతో ఎ. ఐ. సి. సి. గోవా తీర్మానంచేసిందా అన్న ప్రశ్న కాయన సత్యాగ్రహంచేటి ఒకరి ప్రాంతంలోకి మరొకరు జొరబడడం కాదనీ అంతకన్నా చాల గొప్పదనీ పేర్కొన్నారు.

విద్యార్థులు పైకిరావాలంటే రాజకీయాల్లో నిగ్రహము, క్రమశిక్షణలతో పాల్గొనాలని మీనన్ సూచించారు. విద్యార్థులు వర్గ దృష్టికి పోకుండా ఉంటే కాలేజీల్లో పార్టీ రాజకీయ సంస్థ లేర్పాటు చేసుకున్నా ఫర్వాలేదని అంటూ మీనన్ ఇండియా అంతర్జాతీయ సౌహార్దత నిపుల పరిచారు.

భారత విదేశాంగ విధానం వల్ల ఇతరులకు లాభమైనట్లయితే ప్రపంచ శాంతికి ఆధారభూతమైన యీ విధానం కొరకు ఇండియా కొన్ని త్యాగాలు చేసినా ఇతరులు కూడా ఇండియా కొరకు త్యాగాలు చేయవలసి రాగలదనీ సర్వ నాశనమో, సహజీవనమో తేల్చుకోవలసిన యీయుగంలో భారత విధానం విజయవంతమౌతుందనీ శ్రీ మీనన్ తెలిపారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు మధ్యాహ్నం విమానంలో న్యూఢిల్లీనుండి బొంబాయికి వచ్చారు. ఆయన శనివారం లండనుమీదుగా న్యూయార్కు వెళ్ళుతారు.

అడ్డిగమెట్టి బస్తీ కాంగ్రెస్ అధ్యక్షుని మృతి

హైద్రాబాద్, సెప్టెం 8
అడ్డిగమెట్ బస్తీ కాంగ్రెస్ అధ్యక్షుడు, బస్తీ (వివాహ, మరణ) సహకార సంఘాధ్యక్షుడు నగు శ్రీ పి. లక్ష్మయ్యగారు యీ మధ్యాహ్నం గం॥ 1-5 లకు అకస్మాత్తుగా మరణించినారు వీరు స్థానికముగా హనుమాన్ దేవాలయమును కూడ నిర్మించుటలో శ్రద్ధ గైకొన్నారు. వీరి అంత్యక్రియలు రేపు శుక్రవారం జరుగుతవి.

3 వ్వర లక్షలతో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు

నగరంలో ఏర్పాటునకై తలపెట్టబడినట్లు శాసనసభలో వెల్లడి

హైద్రాబాద్, సెప్టెం 8
హైద్రాబాద్ నగరంలో మూడు 'బి' తరగతి, 15 'డి' తరగతి అగ్గిపెట్టెల కర్మాగారాలను స్థాపించడానికి తలపెట్టబడినదని 'బి' తరగతి ఫ్యాక్టరీలకు రు. 312000, 'డి' తరగతి వాటికి రు. 6000 ఖర్చుతో యానీ పోడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీరామకృష్ణప్ప తెలిపారు. 'బి' తరగతి అగ్గిపెట్టెలఫ్యాక్టరీలు అనఖనగర్ (1) ముషీరాబాద్ (2) లలోను. 'డి' తరగతి ఫ్యాక్టరీలు చార్మినార్, అయిరబీచాన్, కుత్బిగూడా, దారుషిఫా, చిక్కడపల్లి, జట్టిగూడా, బన్సీలాల్‌పేట, పాతబుల్‌పేట, ముల్లేపల్లి, శాలానగర్, గడ్డిఅన్నారం, సైదాబాద్, సుల్తాన్‌బజార్, అనఖనగర్, జషీర్బాగులలోను ఏర్పాటు కాగలవని కూడా తెలుపబడింది.

రాష్ట్రంలో 1950నుండి 1953జూలై అఖరువరకుగల మొత్తం వ్యవసాయాదాయపు పన్ను రు. 4487118-8-3 ఉందనీఅందులో రు. 2320967-13-6 లు వసూలయ్యాయనీ ఆయన మరో ప్రశ్నకు జవాబుగా తెలిపారు. అప్సిలేట్, రివిజన్ అధికారులు దాదాపు రు.1048800 విలువగా ఉంచినందున ఇంకా వసూలు కావలసినది దాదాపు రు. 1319390 అని కూడా శ్రీ విమోచనాక్షప్ప అన్నారు.

సాంఘిక సేవా శాఖ ఉపమంత్రి శ్రీశంకరదేవ్ ఒక ప్రశ్నకు సమాధానంగా తమశాఖనుండి సబ్సిడీతో నడుపబడే ముస్లిం పెంపకబడిన తరగతుల హాస్టళ్ళు రాష్ట్రంలో ఏమీ లేవన్నారు.

డిప్యూటీ హోంమంత్రి శ్రీఎల్లేకర్ ఒకసభ్యునికి జవాబిస్తూ 1955 జూలైనుండి పోలీసు శాఖలో చేర్చబడినందుకు (వాన్‌గార్డ్ టిక్ పదవులు) పదవులున్నవారి పట్ల ముఖ్యంగా మెట్రిక్యులేట్లనట్ల నిర్లక్ష్యం చూపబడుతున్నదన్న ఆరోపణ అసత్యమని వివరించారు.

హైద్రాబాద్ సహకార సంఘాల చట్టం (1951) ప్రకారం 1955 జూన్ అఖరుకు రాష్ట్రంలో 31 లోఆపరేటివ్ గృహనిర్మాణ సంఘాలు నమోదయ్యాయనీ అవి మొదటగల్లోని 13 సంఘాలకు 7.9 లక్షలు, జిల్లా నగరాల్లోని 12 సంఘాలకుకూడా అంతేమొత్తము కేటాయించబడిందనీ మరో ప్రశ్నకు జవాబుగా స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ ఎల్లేటి తెలిపారు.

రాష్ట్రంలో మూడుప్రాంతాల్లోను కరువు శాఖలోని సాంఘిక సేవాధికారులు, వర్కర్లు, నాన్‌గెజిటెడు ఉద్యోగుల సంఖ్యలు వరుసన తెలంగాణ: 15,31,371, మరట్వాడా 6,24,27, కర్నాటక: 2,21,10' అని శ్రీశంకరదేవ్ వెల్లడించారు. (ఎ.ఎన్.ఎస్)

నిజాం ప్రయాణం: ట్రాఫిక్ కంట్రోలు

ప్రత్యేక నియమాలు ఏవీలేవని అసెంబ్లీలో వెల్లడి

హైద్రాబాద్, సెప్టెం 8
హోంశాఖ ఉపమంత్రి శ్రీనివాసరావు ఎల్లేకర్ నేడు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాజప్రముఖ్ నిజాం తన కారులో పబ్లిక్ రోడ్లమీదుగా పోతున్నప్పుడు రాకపోకల్ని నిరోధించాలని నియమాలేవీ ప్రత్యేకంగా లేవన్నారు.

రోడ్డుపై ప్రయాణం చేసే వారందరికీ ఒకేవిధమైన నియమాలు వర్తిస్తాయని శ్రీ ఎల్లేకర్ అన్నారు.

1955 జూలై 14 న జరిగిన సంఘటనను ప్రస్తావించి రాజప్రముఖ్ ఒక హజ్‌రాజు హాలులో ప్రవేశించగా దాని బయట వేలాదిమంది చేరారని, ట్రాఫిక్ పోలీసులు కోరగా ప్రజలు చెమ్మటగా కదిలిపోయారని ఆయన అన్నారు. దీనివలన రాకపోకలకు యిబ్బంది కలిగింది. అంతేగాని పోలీసులు నిరోధించలేదు.

ఇవ్వడి డిప్యూటీ మంత్రుల సంపత్తిదానం

హైద్రాబాద్, సెప్టెం 8
సాంఘిక సేవా శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ శంకరదేవ్, కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగంగార్లు తమ ఆదాయంలో 16 వ వంతును సంపత్తిదానంగా ఇచ్చారు.

పోర్చుగీసులకు పాకిస్తాన్ సహాయం

బాండుంగ్ నిర్ణయాలకు వ్యతిరేకంగా చర్యలు

బెల్గాం, సెప్టెం 8
గోవాలోని విశ్వసనీయ వర్గాల ద్వారా చేరుతున్న సమాచారాన్ని బట్టి పాకిస్తాన్ ప్రభుత్వం బాండుంగ్ నిర్ణయాలకువ్యతిరేకంగా గోవా, దాడయ్యా, జాబుకలోని పోర్చుగీస్ అధికారులకు తోడ్పడుతూ భారత ప్రభుత్వం సంబంధాలను త్రెంచుకొనడం వలన కలిగిన యిబ్బందుల్ని తీర్చుతున్నదని తెలుస్తున్నది.

గోవాలోని విద్యార్థులు మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరు కావడానికి అంగీకరించ వలసిందిగా పోర్చుగీసు ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరినదని, కరాచీలో నిపాకిస్తాన్ విశ్వవిద్యాలయంగోవాలోని విద్యార్థులకు సౌకర్యాలుకల్గించడానికి తగువిధాల్లు చేయడానికి హామీయిచ్చినదని తెలుస్తున్నది.

గోవా- భారత దేశాలమధ్య అన్ని విధాలైన రాకపోకల్ని ఇండ్ చేయడం వలన గోవాలోని ఎస్. ఎస్. సి. విద్యార్థులు (గోవాలోని అన్ని ఉన్నత పాఠశాలలు బొంబాయి ఎస్.ఎస్.సి. బోర్డుకు అనుబంధం బడినవి) అక్టోబరులో జరిగే ఎస్.ఎస్.సి. పరీక్షకు వలసిన ఫారాలను నింపలేక పోతున్నారు.

ఈ విషయంలో పోర్చుగీసు ప్రభుత్వం పాకిస్తాన్‌సహాయాన్ని కోరిందని ఈ వార్తలు తెలుపుతున్నవి.

లిస్బన్ నుండి భారతదేశంలోని పోర్చుగీసు స్థావరాలైన గోవా, డయ్యా, జాబుకలకు అన్నివిధాల విమాన సౌకర్యాలను కరాచీ విమానాశ్రయంలో పాకిస్తాన్ ప్రస్తుతం కల్పిస్తూవేవుంది.

ఉద్యమంక్రమబద్ధంకాక పోబట్టే-ఈతీర్మానం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 8
"ఎ. ఐ-సి-సి- గోవా తీర్మానం జాతీయ ప్రాతిపదికను గాని, గోవా విముక్తి ఉద్యమస్థితినిగాని ఏమీమార్చలేదు. కాని కార్యక్రమ విధానంలో మాత్రం కాంగ్రెస్ ఒక నిర్దిష్టమైన హేతువాద పద్ధతిని అవలంబించి నట్లయింది" అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీయు-ఎన్- ఢేబర్ ఎ-ఐ-సి-సి- తీర్మానంమీద వస్తున్న విమర్శలకు జవాబిస్తూ ఒకప్రకటనలో పేర్కొన్నారు-

"అంతర్జాతీయ విషయాలను గూర్చి జాతీయోద్యమం నడుపవలసి వస్తే అది ప్రభుత్వంద్వారానడుపాలి" అని శ్రీ ఢేబర్ తెలిపారు. భారత ప్రభుత్వ గోవావిధానం పార్లమెంటు ఆమోదాన్ని పొందింది కాబట్టి ప్రజలంతా దాన్ని అనుసరించుట తప్పదన్నారు. గోవా విషయంలో వ్యక్తి సత్యాగ్రహం పూర్తిగా వ్యక్తిసత్యాగ్రహంగా ఉండక దాన్ని రాజకీయ పక్షాల ఆలోచనల ప్రకారం సమూహ సత్యాగ్రహంగా రూపొందించినప్పుడు అటువంటి పరిస్థితుల్లోకంకర్తవ్యతా విమూఢస్థితివచ్చి కాంగ్రెస్ జాతీయ శ్రేయస్సుదృష్టితోనే సత్రము పద్ధతిని సాగిన సత్యాగ్రహం అక్కర లేదనుకొని తీర్మానించింది అని శ్రీఢేబర్ వివరించారు.

ఎ. ఐ.సి.సి. తీర్మానం కాంగ్రెస్ కలతిధానానికి వైరుధ్యమేమీ కాదు. మొదటినుండి సత్యాగ్రహం వ్యక్తిగతంగా జరగాలని కాంగ్రెస్ కోరింది. కాంగ్రెస్ వాదుల వ్యక్తిగతంగా సత్యాగ్రహం చేయడానికి ఆనుమతిలిచింది. కాని యీవ్యక్తిగత సత్యాగ్రహం నిలువలేదు. సమూహ సత్యాగ్రహమైంది. తర్వాత శాంతిభద్రతల్లో గోవాపరిస్థితిని కాంగ్రెస్ కోరింది. కాని పోర్చుగీసు హింసాకాండ శాంతిప్రతికూలమౌతున్నది. అందువల్ల ఎ-ఐ.సి.సి.సి. సత్యాగ్రహాన్ని కూడదనుటూ తీర్మానించవలసి వచ్చింది అని శ్రీఢేబర్ నేటిప్రకటనలో స్పష్టపరిచారు. (యు-పి.ఐ.)

మొక్కలరక్షణ కేంద్రసంస్థ

హైద్రాబాద్‌లో నెలకొల్పు భారతప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాద్, సెప్టెం 8
హైద్రాబాదులో మొక్కల రక్షణసంస్థ కేంద్ర కార్యాలయాన్ని నెలకొల్పడానికి భారతప్రభుత్వం మంజూరుచేసినట్లు తెలుస్తున్నది-

మొక్కలరక్షణసంస్థ తొలిపని మొక్కల తెగుళ్ళు, చీడపు నిరోధించడానికి కృషిచేయడం.

అత్యవసర పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వపు మొక్కల రక్షణ పనులకు తోడ్పడడానికిగాను ఈ సంస్థ పని చేస్తుంది.

పరికరాలను కొనడానికి అయ్యే ఖర్చు రు. 12.64 లక్షల్ని, దీనిని నిర్వహించడానికి వీటా అయ్యే రు. 2.5 లక్షల్ని కేంద్రప్రభుత్వం భరిస్తుంది.

క్రిమిహరులను నల్లబేసి భరించుతీసుకొని అత్యవసర పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వాలకు సరఫరా చేయడానికి కూడ నిర్ణయించబడింది.

నెహ్రూ గ్రంథంలో కమ్యూనిస్ట్ పార్టీ ప్రసక్తి

మార్చవలసిందిగా తన రష్యాపర్యటనలో ఎవరూ కోరలేదని ప్రధాని తెలివిడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8
తన సోవియట్ రష్యా పర్యటన సందర్భంలో ఎవరుగాని తన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' గ్రంథంలో భారత కమ్యూనిస్టుపార్టీనిగూర్చి తాను వ్రాసిన అంశాలను మార్చవలసిందిగా కోరలేదని యీవేళ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కౌశల్ ప్రశ్నకు జవాబిస్తూ ప్రధానిపండిత్ నెహ్రూ తెలిపారు.

ఇదంతా దోబూచులాడినట్లుగా ఉందనీ, ఇటువంటి అభిప్రాయాన్ని వినడం ఇదే ప్రథమమనీ నెహ్రూ అన్నారు. 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' గ్రంథ ప్రతులు రష్యాలో చాల అమ్ముడుపోతున్నవి.

రష్యాలో రైల్వేస్టాల్సులోను ఇతర ప్రదేశాల్లోను భారతీయ గ్రంథాలను అమ్మడంలో ఏమైనా నిషేధాజ్ఞలున్నాయా అని శ్రీకౌశల్ వేసిన ప్రశ్నకు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాధనలీ ఖాన్ యీవిషయంలో సమాచారం సేకరించడం పూర్తయినతర్వాత తెలుపబడగలదన్నారు. నేతాజీ ఫొటోస్టు కాబట్టి, గాంధీజీ మరణానంతరం కాబట్టి రష్యాలో గాంధీజీ, నేతాజీ, తుకారాంల పుస్తకాలపై నిషేధం ఉందా అన్న మరో ప్రశ్న కాయన కొట్టిపారేశారనీ యీ సమాచారమంతా సమగ్రంగా తెలుసుకుందామని అన్నారు.

పుకరావానపశుశాఖామంత్రి శ్రీ మెహరచంద్‌ఖన్నా ఒక ప్రశ్నకు జవాబిస్తూ తూర్పుపాకిస్తాన్ తరఫాన్తు ఉపకారానికై రెండుపోట్లు 8 వేల ఎకరాలు హైద్రాబాదు రాష్ట్రంలో సేకరించబడ్డాయని తెలిపారు.

ద్వితీయ పంచవర్షప్రణాళికక్రింద పెరుగుతున్నసరకులవారు అధికసంఖ్యల్లో నివసిస్తున్న రెండు ప్రధానప్రాంతాలకు బ్రాడ్‌కాస్టింగ్ సౌకర్యాలు కల్పించేందుకు తలపెట్టబడిందని సమాచారమంత్రి శ్రీ బి. వి. కేసార్ తెలిపారు.

బుష్రూన 2500 అయింట్మెంట్సు వారికి భారతప్రభుత్వం అనేకమందికి అవ్వినాలు పంపుతున్నదనీ దరఖాస్తులూ, పంపకాలూ మాత్రమే అవ్వినాలు పంపితే చైనాప్రభుత్వంద్వారా పంపుతామనీ లోకసభలో ప్రశ్నకు సెప్టెంబరు జవాబిచ్చారు.

మరో ప్రశ్నకుజవాబిస్తూ సమాచార మంత్రి శ్రీ బి. వి. కేస్కార్, రవీంద్రనాథటాగోర్, సరోజినీనాయుడు, సర్దార్‌పటేల్, సి- ఎఫ్- ఆండ్రూస్, వి- ఎస్. శ్రీనివాసశాస్త్రిగార్ల ప్రసంగాల రికార్డులను భద్రపరుచుకున్నామనీ నేతాజీ రికార్డు ప్రసంగాలు లభించలేకపోతున్నట్లయితే వాటిని భద్రపరుస్తామనీ తెలిపారు- గాంధీజీ ప్రార్థనాసంకలనమన్నాసారి కార్డులను కూడా ప్రభుత్వం ప్రొటెక్ట్ చేసి గాంధీ స్మారకనిధికి అందజేయబడినవి అని ఆయన అన్నారు- (యు-పి-ఐ)

అధికమాన పూజ

హైద్రాబాద్, సెప్టెం 8
అధికమాన సంవత్సరంలో భద్రకాళి భండార్ కార్యక్రమం శ్రీ ఉపాసని పేట్లలో ఈ నెల 10 నుండి 11వ తేదీవరకు నిర్వహించబడినది.

కార్పొరేషన్ల బిల్లు

71 క్లాజులవరకు ఆమోదం

హైద్రాబాదు, సెప్టెం 8
హైద్రాబాదు శాసనసభ యీవేళ మున్సిపల్ కార్పొరేషన్ల బిల్లులో 13 క్లాజులనుండి 71క్లాజువరకు చర్చలు జరిపి వాటిని ఆమోదించిన అనంతరము రేపు మధ్యాహ్నానికి వాయిదాపడింది-

నేటి చర్చలో 2 క్లాజులు తొలగింపబడ్డాయి, మిగిలినవి కొద్దిపాటి సవరణలతో ఆమోదింపబడ్డాయి-

మొత్తం 40 సవరణలు ప్రతిపాదింపబడగా, కాంగ్రెస్‌వారి సవరణలు తప్ప మిగిలినవి వీగిపోవడమో ఉపసంహరింపబడడమో జరిగింది-

మిగిలినక్లాజులచర్చ రేపు సాగుతుంది.

పోలీసులు వద్దంటున్నా సత్యాగ్రహులముందంజ

వినోబా జయంతినాడు సత్యాగ్రహానికి శ్రీ గద్రేగురూజీ రాక

సావంత్వాడి, సెప్టెం 8
వినోబాజీ జయంతినాడు గోవా సత్యాగ్రహం చేయడానికి స్థిరసంకల్పులైన వినోబాజీ శిష్యుడు శ్రీ గద్రేగురూజీ యీ ఉదయం చాందా నరిపడ్డమను చేరుకున్నారు. తన సత్యాగ్రహ నిశ్చయాన్ని తెలుపుతూ గోవా గవర్నరుకు తాను వ్రాసిన లేఖను సమూధానం పంపారా అని తెలుసుకోడానికాయన సత్రదేవివద్దకు వచ్చి గోవా అధికారుల్ని కలుసుకొన్నారు. జవాబు విమన్నా ఉంటే తెలుపవలసిందని తాను రెండుగంటలు వేచిఉంటానని ఆయన చెప్పారు. మూడుగంటలాగినా అతీగతీ లేదు. ఈలోగా రాజనగరి డి. ఎస్. పి. వచ్చి గోవా సత్యాగ్రహులను పోనియరాదన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియబరిచి డి. ఐ. జి. మిమ్మల్ని చూడాలనుకుంటున్నారని చెప్పారు. గద్రేగురూజీ ప్రభుత్వ ఉత్తర్వులను గురించి డి. ఎస్. పి. చెప్పినప్పుడు నవ్వి అయితే నన్ను అరెస్టు చెయ్యాల్సిందేగాని నేను సత్యాగ్రహం మానను అని పలికి డి. ఐ. జి. ని యూడబాడానికి వెళ్ళారు.

గద్రేగురూజీతో పాటు సత్యాగ్రహం జరుపడానికి నికింద్రాబాద్‌నుండి 3 గురు సత్యాగ్రహులు జైప్రకాశ్ నాయకత్వాన రేపు బయలుదేరి వెళుతున్నారు.

శాలేజీవిద్యార్థిని సత్యాగ్రహ ప్రయాణం

గుంటూరు మెడికల్ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్న సులోచన అనబడు విద్యార్థిని గోవాఉద్యమ వార్తలను చదివి ఉద్రిక్తయై తన తలిదండ్రుల్ని చూసివస్తానన్న సాకుతో హాస్టలు నూరుంచిపెంచిపెట్టుకుండి అనుమతి పొంది గోవా సత్యాగ్రహంలో పాల్గొడానికై ప్రస్తుతం బెల్గాం చేరినట్లు వార్తవచ్చింది. ఆమె అసలు నిర్ణయంఒక లేఖలో బ్రాహ్మి తనగదిలో విడిచి వెళ్ళిందట.

గోవాలో స్వాతంత్ర్య కాంక్ష

గోవాలో ఉన్నవారంతా - భూస్వాములు, రవాన్యవ్యాపారులుతప్ప- గోవా విముక్తికే కోరుకున్నారనిఇటీవల గోవాకు వెళ్ళివచ్చిన భారతనాయకుల జాతీయ యూనియన్ కార్యదర్శి సి. మెండేస్ నేడు తెలిపారు. ముఖ్యంగా కార్మికులు తాము ఇండియాలో చేరితే తప్ప బాగుపడేది లేదని విశ్వసిస్తున్నారట.

పోర్చుగీస్ ప్రభుత్వ నిషేధాజ్ఞలను గూర్చి త్వరలో చర్చించి నిర్ణయాలు తీసుకోడానికై కలకట్టా డయ్యాయుత్తి సత్యాగ్రహసమితి 16 వ తేదీన సత్యాగ్రహాలు జట్టుగా పంపడాన్ని ప్రస్తుతానికి ఆపింది.

వేరే మార్గం చూపాలి

గోవా చర్యాసమితి (బొంబాయి) అధ్యక్షుడు డా॥ జి. బి. చుర్లాకేడాళ ప్రకటన చేస్తూ గోవా సత్యాగ్రహోద్యమవాదులు నిరాశకాబడకుండా ఉండేందుకు సత్యాగ్రహాన్ని నిషేధిస్తున్న ప్రభుత్వం మరోమార్గం చూపాలని కోరారు. సత్యాగ్రహానికి గోవన్లు వస్తున్నవనికివస్తాయి, భారతీయులు వస్తారన్న భేదభావం త్వరలో తొలగిపోవాలని కూడా ఆయన అన్నారు.

అన్నిచర్యలూ గైకొనాలి

మహారాష్ట్ర కాలేజ్‌స్టూడెంట్ 28వ వార్షిక సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ బి. జి. గద్వారే భారత ప్రభుత్వం గోవా విముక్తికై అన్ని చర్యలూ గైకొనాలనీ గోవా సమస్య చిన్నదిగా కన్పించినా రాజకీయ కృష్ణాన్ని అలోచించి శాంతి ప్రదక్షంమైన మనంతోందరకాటు చర్య అక్కడగడం తగదనీ అన్నారు. మహారాష్ట్రుని ఆశయం మన స్నేహంలో ఉంచుకొనాలనీ ఉద్రేకపడి సత్యాగ్రహ పవిత్రాన్ని కళంకపరచరాదనీ ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలకు చెందిన 32మంది సత్యాగ్రహులుజట్టుప్రభుత్వ నిషేధాజ్ఞలకు కూడా ఇంకక నేడు దోండ్ మార్గమ ఇయలుదేరి వెళ్ళింది. మార్గాంవద్ద పోలీసులు వారిని అడుకాణించారు. అయినా గోవా విమోచన సమితి ఉత్తర్వులిస్తే తప్ప తాము వెనుదిరగమని వారుముందుకుసాగి వెళ్ళారు.

(యు. పి. ఐ)

మహిళా కళాశాల వర్క్‌షాపు

స్త్రీల సహాయార్థం సెప్టెంబరు 10 నుండి ప్రారంభం

హైద్రాబాద్, సెప్టెం 8
జీవనానికి కాంక సంపాదన చేయగోరి, దరిద్రులలో పనిచేయుటకు స్త్రీలకు సహాయపడే నిమిత్తం మహిళా కళాశాల సెప్టెంబరు 10వ తేదీన స్త్రీల వర్క్‌షాపును తెరవనున్నది.

కుట్టు, ఎంబ్రాయిడరీ, మున్నగు పనులకు ఆర్డర్లు గైకొనబడుతాయి. ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు బట్టలు కుట్టి, ఎంబ్రాయిడరీ పని చేయబడుతుంది. వీరిపని సాంకేతికశాఖ రిటైర్డు సభ్యుడైన ఒక అనుభవజ్ఞుడు పర్యవేక్షిస్తాడు.

ఈ వర్క్‌షాపు ఆదివారాలలో మినహా మిగిలిన రోజులలో ఉదయం 10 నుండి 2 గంటలవరకు పనిచేస్తుంది.

10 వేలవిళ్లనాటి అస్థిపంజరాలు

టోక్యో, సెప్టెంబర్ 8
దాదాపు 7 వేలనుండి పదివేల సంవత్సరాల క్రితం పాతిపెట్టబడిన ఒక శిశువు అస్థిపంజరం ఒకనెలరోజులక్రిందట ఇక్కడికిదగ్గరలోగల 'అమోవా' అనుచోట అమెరికా శాస్త్రవేత్తలకు దొరికింది. అప్పటి కాలానికి సంబంధించినదే అయితే అమెరికన్ ఇండియన్ అస్థిపంజరంకూడా లభించినదట. కేజీ ఆధారంతో చరిత్రకందని యుగాలనాటి మానవజీవిత విశేషాలనుకనుగొనవచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు

మొక్కజొన్న ధరలు

హైద్రాబాద్, సెప్టెం 8
రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావుగారు రాష్ట్రద్వితీయ పంచవర్ష ప్రణాళిక సందర్భంలో జాతీయ అభివృద్ధికౌన్సిల్ సమావేశంలోపాల్గొనని నేటిఉదయం న్యూఢిల్లీనుండి తిరిగి వచ్చారు. ఆయన ముఖ్యమంత్రులు, పి-సి-సి అధ్యక్షు, కార్యదర్శుల సమావేశంలో కూడా పాల్గొన్నారు.

పశ్చిమ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె-వి-నరసింగరావుగారు సెప్టెంబరు 10 వ తేదీన న్యూఢిల్లీనుండి తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి తిరిగి రాక

హైద్రాబాద్, సెప్టెం 8
రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావుగారు రాష్ట్రద్వితీయ పంచవర్ష ప్రణాళిక సందర్భంలో జాతీయ అభివృద్ధికౌన్సిల్ సమావేశంలోపాల్గొని నేటిఉదయం న్యూఢిల్లీనుండి తిరిగి వచ్చారు. ఆయన ముఖ్యమంత్రులు, పి-సి-సి అధ్యక్షు, కార్యదర్శుల సమావేశంలో కూడా పాల్గొన్నారు.

పశ్చిమ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె-వి-నరసింగరావుగారు సెప్టెంబరు 10 వ తేదీన న్యూఢిల్లీనుండి తిరిగి వస్తారు.

కార్మికులకు హెచ్చు వేతనాలు

ఇవ్వడానికి క్రిస్లర్ కార్పొరేషన్ అంగీకారం

డెట్రాయిట్, సెప్టెం 8

కార్మికులకు పనిలేకపోయిన రోజులలో నయితం వారికి గ్యారంటీగా జీతాలు ఇవ్వాలనే ప్లానును ఆమోదించిన జనరల్ మోటార్సు, ఫోర్డుకంపెనీలలాగే, క్రిస్లర్ కార్పొరేషన్ కూడా దానిని ఆమోదించింది. ఈ మూడు అమెరికాలోని పెద్ద మోటారు కంపెనీలు.

కర్వధంగా యునైటెడ్ ఆటోమొబైల్ వర్కర్స్ సంఘంవారు క్రిస్లర్ కార్పొరేషన్‌వారు మూడు సంవత్సరాలకు ఒక కాంట్రాక్టుమీద సంతకాలు చేశారు.

బుధవారం అర్ధరాత్రిముందే సమ్మె జరపాలని క్రిస్లర్ కార్పొరేషన్ కాలూకాక 61 ఫ్యాక్టరీలలోని 1,39,000 మంది కార్మికులు నిశ్చయించుకొని, ఆరభంగాచేశారు. ఈ ఫ్యాక్టరీలన్నీ ఏడు రాష్ట్రాలలో వున్నాయి. వారు సమ్మె ప్రారంభించిన ఆరు గంటల తరువాత కాంట్రాక్టు మీద సంతకాలు చెయ్యడం జరిగింది.

ఎంతమంది కార్మికులు పని మంచి తగ్గించబడతారో వారందరికీ జీతంలో సూటికి 65 వంతుల వరకు ఇవ్వబడుతుంది. వారు26సంవత్సరాలవరకు ఎన్నాళ్ళు పనిచేస్తారో అన్నాళ్ళు ఇవ్వబడుతుంది.

ఈకొత్త కాంట్రాక్టుప్రకారంకార్మికుల జీతాలు గంటకు ఆరు సెంట్ల చొప్పున ప్రతినెట వచ్చే మూడేళ్ళు పెంచబడుతాయి. పెన్షన్లు, వైద్యసహాయం, ఇన్స్యూరెన్సుని పుణ కార్మికులకు గంటకు మరొక8సెంటులహెచ్చు జీతం- ఇవన్నీకూడా కాంట్రాక్టులో వున్నాయి.

132 గంటల నిర్విరామ సైకిలింగ్

11 సెప్టెంబర్‌న విక్టరీ ప్లేగ్రౌండ్స్‌లో ప్రారంభం

హయిద్రాబాద్, సెప్టెం 8

సెప్టెంబర్ 11 వ తేదీన విక్టరీ ప్లేగ్రౌండ్స్‌లో జోసఫ్ పి. థోల్ 132 గంటలసేపు నిర్విరామంగా సైకిలుత్రొక్కడాన్ని ప్రారంభిస్తారు. పీరు ఉదయం పది గంటలకు సైకిల్‌త్రొక్కడాన్ని ప్రారంభిస్తారు. సెప్టెంబర్ 16వ తేదీరాత్రి 10 గంటలకు సైకిల్ మీంది దిగుతారు. ఈప్రదర్శనను ప్రారంభించవలసినదిగా విద్యామంత్రి గోపాల్ రావు ఎక్బోటే కోరబడినాడు. మిస్టర్ థోలట్ మద్రాస్ విశాఖ తదితర భారతదేశమందలి ముఖ్య పట్టణములలో సైకిలు ఎక్కువకాలంత్రొక్కే ప్రదర్శనలనుఇచ్చి యున్నారు. విదేశాలలోగూడా తమనిపుణతను ప్రకటించదలచుతున్నారు. ఇప్పటివరకు నిర్విరామంగా సైకిల్‌ను త్రొక్కే ప్రపంచ రికార్డు 113 గంటలేను. (ఎ-ఎన్-ఎస్)

అమర్‌నాథ్‌జా మరణానికి సంతాపం

హయిద్రాబాద్, సెప్టెం 8

హిందీప్రచారసభ ఆధ్వర్యంలోఇటీవల జరిగిన సభయందు డాక్టర్ అమర్‌నాథ్‌జా మరణానికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించబడినదీ. ఈ సందర్భంలో పండిత్ వంశీధర్ విద్యాలంకార్ తదితరులుమాట్లాడినారు. (ఎ-ఎన్-ఎస్)

డన్‌లప్

ట్రాన్స్‌మిషన్ బెల్టింగ్

చదరపు అంచు



మితవ్యయంతో అంచులు అరగకుండా, చిక్కులేవీ లేక, కచ్చితంగా పనిచేయునట్లు ప్రత్యేకంగా నిర్మింపబడ్డాయి. హై స్పీడ్, హెవీ డ్రైవులకు ఉత్తమమైనవి.

స్టాకిస్టు:

బాల్లిబాయ్ & కంపెనీ (హైదరాబాద్) లిమిటెడ్. రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్

DRAX-SB70

ఉజ్జయిన పంచాంగ అధిక భాద్రపద ఇట్లు రా. 12-41 లోపు. 3-49 ఉ. వ. 8-22 మొ, 9-52 వరకు. రా. వ 9-2 మొ; 10-31 వరకు.

కలియుగము

ఈ కలియుగములో నీకు ఎవరయా దానమిచ్చేది? అని కొందరు నాతో అనిరి. ద్వాపరములో, త్రేతాయుగములో రావణుడు, కంసుడు ఉండిరి. కాని కలియుగములో రామకృష్ణ పరమహంస, గాంధీ మహాత్ముని వంటి మహాపురుషులు పుట్టిరి. అందువల్ల ఈ యుగభేద ప్రస్తావన తప్పు.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబర్ 9 శుక్రవారము

ఇండియా-బర్మా సమస్యలు

ఇండియా, బర్మా రెండు అత్యంత స్నేహపూర్వకమైన సంబంధాలుగల దేశాలు. ఆర్థికంగా ఇండియా యిప్పుడిప్పుడే స్థిరత్వాన్ని పొందుతున్నను తన శక్తికొలది బర్మాకు సహాయంచేస్తున్నది. బర్మాకు బియ్యం మనకు అవసరం లేకపోయినా అచటనుండి రావలసిన బాకీ క్రింద బియ్యం తీసుకొనుటకు గత సంవత్సరము ఇండియా ప్రభుత్వం అంగీకరించి యుండెను. బర్మాలో గల స్నేహాన్ని దృష్టిలోనుంచుకొని ఇండియా ప్రభుత్వం కొంత నష్టాన్ని భరించుటకు సిద్ధమైనది.

ఇండియా పట్ల బర్మా ప్రభుత్వము స్నేహభావాన్ని కలిగియున్నను, బర్మా ప్రజలు మాత్రం కొంత విరుద్ధభావాన్ని ప్రకటిస్తున్నారు. బర్మాలో నివసిస్తున్న భారతీయులు వ్యాపార మున్నగు రంగాలలో కొంత ముందుకువచ్చిన కారణాన స్థానికప్రజలలో అసూయ యేర్పడుటకు అవకాశమున్నది. దీనిని తొలగించుటకై సర్వప్రయత్నాలు గావించవలసి యున్నది. ఇండియా-బర్మాల ఆర్థిక సంబంధాలను పునః విమర్శించుకొని దూరదృష్టితో ఇండియా విధానాన్ని నిర్ణయించుకున్నయెడల అనుమానాలను సులభంగానే దూరము చేయవచ్చును. బియ్యం ఒడంబడికవల్ల మనం చేసిన మేలును బర్మా సామాన్య ప్రజలు గుర్తించినట్లు లేదు. బర్మాలో తగు ప్రచారంగావించి వుభయదేశాల స్నేహపూర్వక సంబంధాలను ప్రజలకు తెలియజేసినచో పరిస్థితిలో మార్పు వచ్చుటకు మార్గమేర్పడగలదు.

రంగూన్‌లో యీ మధ్య జరిగిన భారతీయుల కాంగ్రెసు సమావేశంలో అనేక సమస్యలు వెల్లడియైనవి, అందులో అధిక సమస్యలు బర్మా అంతరంగిక సమస్యలేయైనను భారతీయ పౌరసత్వంగల ఏడు లక్షల మంది బర్మాలో నివసించే భారతీయులదృష్ట్యా భారతదేశము వాని పరిష్కారానికి ప్రయత్నించుట అవసరం. బర్మాకు స్వాతంత్ర్యంసిద్ధించిన తరువాత వారు గైకొన్న అనేక చర్యల ప్రభావం అచటనివసించే భారతీయులపై పడింది. బర్మా ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచుటయందు భారతీయులు ప్రముఖపాత్ర వహించియున్నారు. ఈ విషయాన్ని గుర్తించి బర్మా ప్రభుత్వం తమ విధానాన్ని నిర్ణయించుకోవలసి యున్నది. బర్మా ప్రధాని పండితనెహ్రూ ఔదార్యాన్ని చిత్తప్రవృత్తిని బాగుగా యెరిగిన వ్యక్తి. పరిసర రాజ్యాల అభివృద్ధికై ఇండియా పాటుపడే విధానం అందరూ యెరిగినదే. అంతర్జాతీయ వ్యవహారాలలో వుభయదేశాలు కలసిమెలసి పనిచేస్తున్నవి. ఇక బర్మా భారతీయుల సమస్యలను పరిష్కరించుటయందు బర్మా ప్రభుత్వానికి యిబ్బంది వుండగూడదు. ఉభయదేశాల ప్రతినిధులు అప్పుడప్పుడు సమావేశమై సమస్యల నన్నింటిని చర్చించుకొని పరిష్కార మార్గాలను కనిపెట్టే విధానం చిరస్థాయిగా గుర్తింపబడిన పిమ్మట అల్ప సమస్యలు అడ్డంరాజాలవు.

రైతులప్రదర్శనానికి అసెంబ్లీ వాయిదా

కలకత్తా, సెప్టెంబరు 8

పశ్చిమబెంగాల్ శాసనసభాస్పీకర్ రాజభవనంవద్ద రైతులుపెద్దప్రదర్శనం ఏర్పాటుచేయడంవలన వారిమద్దేశించి సభ్యులు ప్రసంగించడానికి వీలుగా అరగంటసేపు సభను వాయిదావేశారుర

కమ్యూనిస్టుల ఆధీనంలోగల బెంగాల్ కిసాన్‌సభచే నిర్వహించబడిన ఈ రైతులు 15,000 మంది నిన్నసాయంత్రం 5 గంటలకునమావేశమై తరువాత రాకపోకలన్నిటినీ నిరోధిస్తూ ఊరేగింపులో అసెంబ్లీ భవనానికివెళ్ళారు. తాము శాసనసభ్యుణ్ణి కలసి దున్నేవానికే భూమి, వెదఖలీలరద్దుమున్నగు అంశాలపై తమ అభ్యర్థనలను తెలుపాలని కోరారు.

ఈప్రదర్శనలో పాల్గొనడానికి బిడ్నాపూర్‌నుండి వస్తున్న 300 మంది రైతులిన్ని లారీలులేకుండా ప్రయాణంచేస్తున్నందుకు నిలిపివేసినట్లు తెలుస్తున్నది. కొందరికి కోర్టులేవరకు జైలుశిక్ష విధించారు.

సైకిళ్ళ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు

బెంగ్లూరు, సెప్టెంబర్ 8

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడిక్కడ సైకిల్ తైన మోలు, టైరులు ఉత్పత్తిసంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ పోటీపరిస్థితులువైనా సైకిలుకు మంచిభవిష్యత్తు ఉన్నదని, దేశంలో సైకిలు పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని అన్నారు.

ఈ క్రొత్త పరిశ్రమ మైసూరులో ప్రారంభంకావడం తనకెంతోసంతోషాన్ని కలిగించినదని చెప్పి మైసూరు ప్రభుత్వం అన్నివిధాలా దీనికితోడ్పడుతుందని హామీయిచ్చారు.

హక్కుల దస్తావేజు

హయిద్రాబాద్, సెప్టెంబరు 7

1358 ఫ. భూమి నిబంధనలోని హయిద్రాబాద్ హక్కుల దస్తావేజు ప్రకారం, 1950 సం. హయిద్రాబాద్ కౌల్దారీ, వ్యవసాయ భూములచట్టం వర్తింపు చేయబడిన కౌళ్ళన్నీ ఈ ప్రకటన అధికార జరీదాలో ప్రచురించబడిన తేదీనుంది హక్కులదస్తావేజులో చేర్చుకోబడుతాయనీ, నడపరుచట్టంక్రింద గల నియమావళిని రద్దుచేయడమవుతుందని హయిద్రాబాద్ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

హైదరాబాద్ ప్రధాన పశుపోషణ శిక్షణ సూపరింటెండెంటు శ్రీయామిడి రాజుచంద్రారెడ్డి (ఎడమ) శ్రీమతి- రత్నప్రభావతి (మద్రాసు) మిస్సోరి విశ్వవిద్యాలయంలో పశుపోషణశాస్త్రాలను పరిశీలిస్తూ గూర్మిన పశువులబొండను తనకి చేయడం యిందు కానవస్తుంది- గత ఆరుమాసాలుగా వారు మిస్సోరి విశ్వవిద్యాలయంలో ఈ విషయమై ప్రత్యేక శిక్షణనుపొంది వివిధ వ్యవసాయ కళాశాలలలో పర్యటించారు-

కెనడానుండి 120 రైలుఇంజన్లు

భారతదేశానికి బహూకరణ

బొంబాయి, సెప్టెంబర్ 8

కొలంబో పథకాన్ని అనుసరించి కెనడా భారతదేశానికి 120 బ్రాడ్ గేజిస్టీమ్‌లైన్లు రైలుఇంజన్‌ల ఇస్తున్నది. ఇవి భారతదేశపు కాలానికైనను అనుసరించి ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినవి.

వీనిలో 30రైలుఇంజన్లు బొంబాయి రేవుకు చేరుకొంటున్నవి. ఇందు 27 సెంట్రల్‌రైల్వేకు అలాట్ చేయబడినవి. ఒక్కొక్కదానిలో రెండు రైలు ఇంజన్‌ల భాగాల చొప్పున మూడు కాన్సైన్‌మెంట్లుఇక్కడికిచేరగా వీటిని సరియైన రూపములో అమర్చుటకై పారెల్‌లోని రైల్వేలో కోవర్క్‌షాప్‌కు పంపబడినవి. ఈ వర్క్‌షాప్‌లో అసెంబుల్‌చేయబడిన రెండుఇంజన్‌లు సెంట్రల్‌రైల్వేలోని ఝాన్సీ డివిజన్‌పై నడుపబడుతున్నవి. మిగతా కాలును భాజీపేట లోకోషెడ్‌కు మార్చబడుతవి.

కెనడా కొలంబో పథకాన్ని అనుసరించి 66 లోకో బాయిలర్లు భారతదేశానికి చేరినవి. వీటిలో రెండు సెంట్రల్ రైల్వేకు ఇవ్వబడినవి.

అంతర్ రాష్ట్రీయ అమ్మకం పన్ను

కొత్తఢిల్లీ, సెప్టెం 8

అంతర్ రాష్ట్రీయ అమ్మకం పన్నుపై పన్నుల విచారణసంఘం చేసినసిఫారసుల ఇంకా ప్రభుత్వం పరిశీలిస్తున్నది. పలురాష్ట్రాలు ఈ కమిషన్ శాస్త్రీయ నిబేదికను అంగీకరించుటకు అంతర్ రాష్ట్ర వ్యాపారంపై అమ్మకంపన్ను వసూలు చేయడాన్ని ఆపివేయుటకు అంగీకరించినది.

కేంద్ర ఆర్థికమంత్రి సి. డి. దేశ్‌ముఖ్ నిన్నలోకసభలో ఒక సభ్యుడు వేసినప్రశ్నకు ఈ సమాచారాన్ని వెల్లడిచేశారు.

(యు-పి-ఐ)

గోవాకువెళ్ళే సత్యాగ్రహులు

బొంబాయి ప్రభుత్వ ప్రతినిధి వివరణ

బొంబాయి, సెప్టెం 8

గోవాలో భారతీయ సత్యాగ్రహులు ప్రవేశాన్ని నిరోధించుటకై చర్యలు తీసుకొనుటకు రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని బొంబాయి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

గోవావెళ్ళే భారతీయ సత్యాగ్రహులు నిరుత్సాహపరచవలసినదిగా అధికారులకు తెలుపడం మినహా ఎట్టి కుదినిర్ణయం ఇప్పటివరకు తీసుకొనబడలేదని గోవన్‌జాతీయులు సత్యాగ్రహం చేయుటకు ఎట్టినిర్బంధాలు లేవని ఈ ప్రతినిధి తెలుపుకున్నారు.

యు-పి-ఐ

విద్యాశాఖ ఉపమంత్రిణి

శ్రీమతి సంగం లక్ష్మీబాయి సెప్టెంబర్ 10 వ తేదీన హయిద్రాబాద్ నుండి భోపాలికి వెళ్ళి తిరిగి అదేరోజు నగరమునకు విచ్చేయగలరు.

(ఎ-ఎన్-ఎస్)

నూతన పద్ధతి గణిత శాస్త్రం

శ్రీ రామచంద్ర అయ్యర్ కనుగొన్న వైనం

హయిద్రాబాద్, సెప్టెం 8

70 ఏండ్ల వయస్సుగల హైద్రాబాద్ రిటైర్డు విద్యావేత్త శ్రీ ఆర్. ఏ. రామచంద్రఅయ్యర్‌చే నూతన గణిత శాస్త్రం కనిపెట్టబడింది. ఆయన మామూలు విధంగా ఎడమనుండి కుడికిగాక, కుడి నుండి ఎడమకు అంకెల్ని గణిస్తారు.

నేత్రాయన విశేషరులతో ముచ్చటిస్తూ గణితశాస్త్రంలో విప్లవాత్మకమైన తన పద్ధతి సాంకేతికమనుండు హిందూ వర్గాంక పద్ధతిపై ఆధారపడినదనిచెప్పి దాన్ని వలవరుస్తూ వేదాలు భాష్యకారాచార్యులనుండి శ్లోకాలను పల్లించారు. ప్రస్తుతం అవలంబిస్తే ఈ విధానం అరబ్బులనుండి వచ్చినదేశాల వారు గ్రహించారని అరబ్బులు ఉజర్ కాలంలో భారతీయ సంస్కృతవిద్యా వేత్తలనుండి గైకొనబడినదని అన్నారు. వారు సంస్కృతంలోగల గణితశాస్త్ర గ్రంథాలను అరబిక్‌లోనికి తర్జుమా చేశారు. అరబిక్ ఎడమనుండి కుడికి వ్రాయబడుతుంది. అదే విధంగావారు ఎడమనుండి కుడికి గణించే విధానాన్ని ప్రవేశపెట్టారు.

తన విధానంలోని ప్రయోజనాలలో ఒకటి అనేక సంఖ్యల మొత్తాన్ని యాంత్రికంగా గణించగలగడమని ఆయన అన్నారు. తాను మానవ ప్రాణాన్ని లెక్కల్ని గణించేయంత్రాలుగా చేయగలననిచెప్పి ఒక అరేండ్ల బాలునిచే ప్రదర్శనం యిప్పించారు. అతడు 10 అంకెలగల బాణిని నిమిషంలో గణించాడు.

తాను కనుగొన్న విషయాలన్నిటినీ చేర్చి ఒక పుస్తకాన్ని త్రాయవలసిందిగా ఉస్మానియావిశ్వవిద్యాలయం తనను కోరినదని ఆయన మాసాలలో ఈ పని పూర్తి కావచ్చునని ఆయనన్నారు.

ఈ పుస్తకం 1 నుండి 1000 వరకు గల అంకెలకు క్యూబ్ రూట్లుకూడా యిస్తుంది. ఒకసంఖ్య క్యూబ్ రూట్లు కనుగొనడానికి తాను 8 పద్ధతుల్ని కనిపెట్టానని ఆయనన్నారు. మూడు పద్ధతులు వివిధ స్థాయిలలోని ప్రజలకు బోధించబడవచ్చును. తన పుస్తకం నిరొత్త పంథాలో వుంటుందని ప్రసంగంలో యింతవరకు అట్టి పుస్తకం ప్రచురించబడలేదని ఆయనన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయవైస్ ఛాన్సలర్ డా॥ నూరిభగవంతం, ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఆయనకు కొంత సైకాన్ని మంజూరు చేశారు. కాని తన పని ప్రశాంతమైన మనస్సుతో పూర్తిచేయడానికి గాను అది సరిపోదని ఆయనన్నారు.

నాలుగు అవినీతి కేసులు

ట్రిబ్యూనల్‌కు నివేదన

హైద్రాబాద్, సెప్టెం 8

1956 ఏప్రిల్ 1 నుండి జూన్ 30వ తేదీ వరకు లంచగొండితనం మరియు అవినీతికి సంబంధించిన నాలుగుకేసులు పోలీస్ మరియు ఎక్సైజుశాఖ ఉద్యోగులపై ట్రిబ్యూనల్‌కు నివేదించబడినవి. ఈ కేసులు విచారింపబడగలవు.

(ఎ-ఎన్-ఎస్)

రిట్రెంచిమెంటు ఉద్యోగుల పునరావాస కృషి

అసెంబ్లీలో ప్రభుత్వం అమలుపరుస్తున్న స్కీముల వివరణ

హయిద్రాబాద్, సెప్టెం 8

నిన్న రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పి-డబ్ల్యు-డి- మరియు కార్మికశాఖల మంత్రి ఎం.ఎస్ రాజలింగం రాజమల్లు వేసినఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఎలక్ట్రిసిటీశాఖలోద్యోగుల సంఘంవారి ఈశాఖలోనికొందరు అధికారులు ఆజమీకి పాల్పడుతున్నారనే విషయము అందినదని, ఈ ఆరోపణలు ఎలక్ట్రిసిటీ పోర్టాలు కురియు అతని చేతిక్రింద పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులపై చేయబడినవనీ ఈ ఆఫీసర్లు తాము పనిచేస్తున్న స్థానములనుండి టిల్లాలకు కతాదిలా చేయబడినారని తెలిపారు. ఈ అధికారుల గూర్చి విచారణ జరుగుచున్నది. ఆ విచారణకు భంగంకాని విధంగానే తిరిగి వీరు ఇటీవల రాజధానినగరానికి ట్రాన్స్‌ఫర్ చేయబడటం జరిగింది.

శ్రీ భుజంగరావు వేసినమరొకప్రశ్నకు ఈ శాఖమంత్రి సమాధానమిస్తూ రోడ్‌గ్యాంగ్ వర్కర్లసర్వీసుల శాశ్వతముచేసే విషయం ప్రభుత్వం సానుభూతితో పరిశీలించినదని అన్నారు. వీరి సర్వీసుల శాశ్వతం చేయడంవలన ఆర్థికంగాకలిగే భారాన్ని గూర్చి ప్రభుత్వం ప్రస్తుతం విచారిస్తున్నది. ప్రభుత్వం ఇప్పుడే వారిసర్వీసులను శాశ్వతం చేయడంలో పలుచిక్కులు వీర్పడేలా ఉన్నాయి. అందుకనిప్రభుత్వము ముందు ఈవిషయం ఆలోచించగలదు. వీరి సర్వీసుల శాశ్వతం చేయడంవలన వీజాకై రు- 225 నెల ఖర్చు ప్రభుత్వానికి అధికంకాగలదు.

నయ్యద్ హుసేన్ వేసిన ప్రశ్నకు శ్రీ రాజలింగం గారు సమాధానమిస్తూ 75422 మంది 1954 జనవరినుండి జూలై 1955 లోగా రిజిస్టరు చేయబడినారని వీరిలో 3454 మంది రిటైరైంది చేయబడిన ప్రభుత్వ ఉద్యోగులు కలరని, వీరిలో 13249 మంది కి ఉద్యోగాలు చూపబడినవని మిగిలిందు 3454 మంది రిటైరైంది చేయబడిన వారు ఉన్నారని తెలిపారు. ఇంకా వీరు రిట్రెంచి చేయబడినవారికై ప్రభుత్వం ఏ యే సౌకర్యాలు కల్పిస్తున్నదో ఇలా వివరించారు.

ప్రభుత్వం రిట్రెంచి చేయబడిన వారి నిరుద్యోగస్థితిని తొలగించుటకు ప్రభుత్వ ఉద్యోగాలు చూపడమేకాక తనరాబాదానికై పలుస్కీములను అంగీకరించినది. ఇందు కర్రబొమ్మల పరిశ్రమను, బట్టల అద్దకం, కొడ్డిపెట్టుబడి పరిశ్రమను మెషినులమరమ్మతులోశిక్షణ ఇచ్చుట, నలీంపాషా, అబ్దుల్ పాషా కాలిజోళ్ళపరిశ్రమ, బిదరీ పరిశ్రమ, హిమ్యూపరిశ్రమ, పైనన్ దండ్లపరిశ్రమ ఇత్తడిసామానులుసిద్ధంచేయుట, పెండి నగిషీ పని, చేతిగాజుల తయారీ, కమ్మరి పని, కట్లరీ, తివాచీలనేత, ఇటుకలు, సిమెంటు మొదలగునవి.

ఎ-ఎన్-ఎస్

నవ్యాంధ్ర సాహిత్య సభలు

హైద్రాబాద్, సెప్టెం 8

సెప్టెంబరు 11,12 తేదీలలో తెలుగు సంస్కృతి సంఘము పక్షమునపై సభలుకాలాదేవీభవనము మిర్జీటాకీస్ రోడ్‌లో జరుగును.

సమావేశ అధ్యక్షులు ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనముగారు ఎం-ఏ- (ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు) కార్యక్రమ వివరాలు ఇవి:-

సింహావలోకనము: "నవ్యకవులకవితా మహత్యాదులు" 11-9-55 తేదీ సాయంకాలము 5 గంటలకు ఉపన్యాసకులు: 1. శ్రీ వి. రామరాజారావు, ఎం-ఏ- (రాయపోలు) లెక్చరర్ ఉస్మానియా ఆర్ట్సుకళాశాల 2. శ్రీ కె. గోపాలకృష్ణయ్యగారు, ఎం-ఏ- (విశ్వనాథ) లెక్చరర్ నిజాంకళాశాల 3. శ్రీమతి కె. యశోదారెడ్డిగారు, ఎం-ఏ- (కడియారం) లెక్చరర్ మహిళా కళాశాల 4. శ్రీయం. బలశేఖరరావుగారు ఎం-ఏ- (జానపద) లెక్చరర్ నిజాంకళాశాల 5. శ్రీపల్లాదుర్గయ్యగారు, ఎం-ఏ-, (జానపదులు) లెక్చరర్ చాదర్‌ఘాట్ కళాశాల 12-9-55 సాయంకాలము 6గంటలకుఉపన్యాసకులు 1. శ్రీవి. ఆనందమూర్తిగారు ఎం-ఏ- (దేవులపల్లి) లెక్చరర్ వివేకవర్ధని కళాశాల 2. శ్రీ ఇరివెంటికృష్ణమూర్తిగారు, ఎం-ఏ- (శ్రీశ్రీ) లెక్చరర్ నిజాంకళాశాల 3. శ్రీమతి నాయని కృష్ణకుమారిగారు ఎం-ఏ- (బంధ్యాల) లెక్చరర్ మహిళాకళాశాల 4. శ్రీసి. నారాయణరెడ్డిగారు ఎం-ఏ-(దాశరథి) లెక్చరర్ మహబూబ్ కళాశాల.

దోపిడి దొంగల పట్టుబడి

ప్రభుత్వంచే బహుమతి ప్రకటన

నాగపూర్, సెప్టెం 8

ప్రఖ్యాత గజదొంగలు దేవీసింగ్, మురాబ్‌సింగ్ తలతరుల్ని పట్టుకొన్న వారికి రు. 50,000 బహుమతి యిస్తామని కరపత్రాలువేసి సాగర్ జిల్లాలో పోలీసులు పంచిపెట్టారు. ఈ దోపిడి దొంగల్ని పట్టడానికి ప్రభుత్వం తీసుకొన్న వివిధ చర్యలలో యిది ఒకటి. వారిని సజీవంగానైనా నిర్జీవంగానైనా పట్టి యివ్వవచ్చునని ఈ కరపత్రాలలో పేర్కొనబడింది.

ఈ దోపిడి దొంగలు విస్తృతంగా మధ్యప్రదేశ్, వింధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలోని సరిహద్దు ప్రాంతాలలో చురుగ్గా పనిచేస్తున్నారు.

సంపాదకీయము

మూడబ్బు ఏమైనట్లు?

వనపర్తి తాలూకాలో చేరిన సోలీపురం గ్రామవాస్తవ్యుడగు శ్రీ. రాంస్వామి "నీ జి హైదరాబాదు" తెలుగు దినపత్రికకు ఒకసంవత్సరము దండా అనగా రెండు రూపాయలు మనియార్డరు చేసినారు. డబ్బు మేనేజరుకు ముట్టినట్లు రశీదు కూడ వచ్చినది.

దాదాపు మూడు మాసములు కావచ్చినవి. ఇంతవరకు పత్రిక లేదు; జాబులు వ్రాస్తే జవాబులేదు. ఈపత్రిక ప్రభుత్వము స్వంతముగా తీసినట్లు తెలుస్తున్నది.

అక్కడ పనిచేసే వాండ్లకు కనీసపక్షం పోస్టాఫీసు వాండ్లకు కనీసపక్షం విచారణచేసి పత్రిక పంపవలెను; లేనిచో మాడబ్బు తిరిగి పంపవలెను.

ఇట్లు

3-9-55 | బి. నారాయణరెడ్డి

అంతర్జాతీయ డైరీ మహాసభ

భారత ప్రతినిధివర్గ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెం 8

ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ గోపాలకృష్ణన్ నాయకత్వంలో ఒక అధికారిక డైరీ ప్రతినిధివర్గం నేడు విమానంలో అయిలదేరి సెప్టెంబరు 17 నుండి లోనాలో జరగనున్న అంతర్జాతీయ డైరీ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి వెళ్ళింది. ఈప్రతినిధివర్గంలోని యితర సభ్యులు భారత ప్రభుత్వ డిప్యూటీ డైరీ అభివృద్ధి సలహాదారుడు శ్రీ హెచ్. సి. వర్మ; యు. పి. డైరీ అభివృద్ధి ఆఫీసర్ శ్రీ ఎన్. కె, భార్గవాలు.

డాక్టర్ సమ్మేళనం

అహ్మదాబాద్, సెప్టెం 8

భారతదేశ చరిత్రలో మొదటిసారిగా నడిలాల్ అనుపత్రిబోర్డు "అక్షమనిర్ణయానికి" నిరసనగా డాక్టర్లు నేడు అహ్మదాబాద్‌లో సమ్మె జరుపుతున్నారు.

మూడుగంటల పర్చ అనంతరం నేడు పనిచేయరాదనే ఈ నిర్ణయాన్ని అహ్మదాబాదు వైద్యపరిషత్ తీసుకొన్నది-

పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ

బిల్లుకు అవామీలీగ్ ప్రాతికూల్యం

కరాచి, సెప్టెంబర్ 8

తూర్పు పాకిస్థాన్ అవామీలీగ్ నాయకుడు అతవుర్‌రహమాన్‌ఖాన్ నిన్న రాజ్యాంగ సభలోమాట్లాడుతూ పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ బిల్లుప్రస్తుత రూపంలో సమర్థింపుటకు వీలులేకుండా ఉన్నదని పాకిస్థాన్ రాజ్యాంగంలో పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణకై అవకాశాన్ని కలిగించాలని నిన్న పాకిస్థాన్ రాజ్యాంగసభలోమాట్లాడుతూ అభిప్రాయపడినారు. పాకిస్థాన్ ప్రముఖసాయిదా రాజ్యాంగంలో ఈఏకీకరణ ప్రతిపాదనచేర్చబడటం సమంజసం కాగలదని అన్నారువీరు. (యు.పి.ఐ.)

103 ఏండ్ల జులూ

బొగుగని కార్మికుడు

ఇప్పటికీ ఆరోగ్యంగా పనిచేస్తున్న వైనం

జోహన్స్‌బర్గ్, సెప్టెం 8

ప్రపంచంలో అల్లా వృద్ధులయిన కొద్దిమందిలో ఒకడైన 103 ఏండ్ల జులూ బొగ్గుగని కార్మికుడు తనను రిటైరుచేయడానికి ప్రయత్నాలుచేస్తున్నా నాటాల్ రాష్ట్రంలోని బొగ్గు గనిలో పనిచేయడానికిసిద్ధపడినాడు.

సిసుస్ ద్వాంబులో ఈ బొగ్గుగని కార్మికుడు బాలఆరోగ్యంగా వున్నాడు. 1909 లో గనులలో ప్రవేశించినది మొదలు యిప్పటికి విరుగోలాలు పెంపుమాత్రమే తీసుకొన్నాడు.

ఇకడు ఈ వయస్సులోకూడ పనికి ప్రతిరోజూ మైళ్ళున్నరనడచి వెడుతాడు. ప్రతిఆదివారం నడచి దర్శికి వెడుతాడు.

యు-పి-ఐ

వస్త్రవ్యాపారులు

గుబ్బా బుచ్చయ్య గారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారు రోడ్లు)

హైదరాబాద్ 8-9-1955
120 రోడ్ల పల్లా ఒక్కంటికి

పసుపు	200-0-0 220-0-0
పెసుర్లు	25-8-0 29-12-0
దొడ్డుబియ్యం	39-12-0 41-0-0
సెంబల్లు	42-0-0 44-0-0
సాంబల్లు	49-0-0 53-0-0
సూకలు	26-0-0 30-0-0
గొట్టెబియ్యం	35-0-0 35-8-0
కందులు పెద్దవి	34-0-0 36-0-0
కందులు చిన్నవి	30-0-0 31-12-0
మినుములు	36-0-0 38 0-0
లంకలు	26-8-0 27-0-0
పెసలు	26-0-0 29-0-0
శెల్లం	28-0-0 31-0-0
తెల్లజొన్నలు	20-0-0 25-8-0
మిరపకాయలు	90-0 0 150-0-0
ఉల్లిగడ్డ కొత్తది	9-0-0 12-0-0
ఉల్లిగడ్డ పాతది	20-0-0 22-0-0
చింతపండు	24-0-0 29-0-0
జీలకర్రలు	27-8-0 28-0-0
తెల్లనువ్వులు	68-0-0 80-0-0
ఇలాతిపలుకులు చిన్నది(నం.18)	37-0-0
బోధన్‌శక్కరి (నం॥ 1 8)	89-0-0
ఆముదాలు	30-8-0
పెద్దకందిపప్పు	46-0-0
చిన్న కందిపప్పు	44-0-0 45-0-0
శనగపప్పు	35-0-0 38-0-0
పెసరపప్పు	48-0-0
మినుపపప్పు	58-0-0 59-0-0
లంకపిండి	35-8-0
ఉప్పుపలుకు	36-0-0 36-8-0

16 శేర్ల మణుము

ధనియాలు	10-0-0 11-8-0
నోము	5-0-0 6-0-0

12 శేర్ల మణుము

అల్లం	4-0-0 4-8-0
దొడ్డిగడ్డ	2-8-0 4-0-0
పల్లుకూనె	10-0-0

40 శేర్ల మణుము

నెయ్యి	95-0-0 115-0-0

ఈ వ్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించి మ.గిట్టినవరుకలు పంపచ్చు తెప్పించవచ్చును

మాన్ సింగ్ విషమిచ్చి చంపబడలేదు

మధ్యభారత్ హోంమంత్రి వివరణ

ఇండోర్, సెప్టెం 7

హోంమంత్రి నరసింగరావు దీక్షిత్ మాన్‌సింగ్ విషమిచ్చి చంపబడినాడన్న వార్త కేవలం అబద్ధమని అందు వాస్తవికత ఏమీ లేదనీ తెలిపారు.

మాన్‌సింగ్ కళేబరం పోస్టుమార్టం చేయబడినదని అందు అట్టిచిహ్నాలేమీ కాన్పించలేదని వీరన్నారు. విధాన సభలో హోంమంత్రి ఈ సందర్భంలో వేయబడిన వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మాన్‌సింగ్ వక్షస్థలంపై కాల్పు చేయబడినది లేక మెడకట్టుపై కాల్చబడినది కాదనరిగా ఎరుగనని అన్నారు.

మాన్‌సింగ్ సోదరుడు నవాబ్ సింగ్ చంపబడలేదు. పోలీసులతో ఆ దొంగల ముఠాకు జరిగిన ఘర్షణలో అతను గాయపరచ బడినాడు.

(యు-పి-ఐ)

గోవాకు బియ్యం రవాణా

కాట్మాండ్, సెప్టెంబర్ 8

ఈ సరిహద్దునుండి గోవాలోనికి బియ్యం రవాణాదొంగదాటుగా జరుగుతుండటంవల్ల ప్రభుత్వం విధించిన ఆర్థిక ఆంక్షలకు భంగం కలిగే అవకాశము కాన్పిస్తున్నది. పాకిస్థాన్‌నుండి సూరాగోవాకు బియ్యం ఎగుమతి అవుతున్నది. గోవానుండి భారతదేశానికి అక్రమంగా బంగారం రేవుతున్నట్లు తెలుస్తున్నది. (యు-పి-ఐ)

బ్రిటిష్ ఉక్కు ప్రతినిధివర్గం

కలకత్తా, సెప్టెంబరు 8

బ్రిటిష్ వారు భారతదేశంలో నిర్మించే ఉక్కు కర్మాగార సందర్భములో తమ సలహా ఇవ్వడానికి మళ్లీ బ్రిటిష్ ప్రతినిధివర్గం త్వరలో భారతదేశానికి రానున్నదని కేంద్ర ఉక్కు మంత్రాంగ కార్యదర్శి భూతలింగం తెలిపారు. [యు.పి.ఐ.]



THE NIZAM SUGAR FACTORY LTD.

Tender Notice,

Sealed tenders are invited for the supply of 350 Nos. Sugar cane trucks of 3 tons capacity each complete with 14" diameter cast steel flange disc type wheels welded or shrunk on 2¾" dia. M. S. axles with outside machined Journals 2½" dai, fitted whith C. I. axle boxes and gunmetal bearings to suit 24" Rail Gauge. These trucks should be 8'9" in length 5'6" in breadth and 6'9" in height. They should be manufactured exactly as per the blue prints available in this office. The tenderers should also quote the time of supply.

The tenders should reach this office before 12 Noon on 15th Sept. 1955 along with a cash deposit, of Rs. 5,000/- against this tender,

Abid Road, MANAGING AGENT,
Hyderabad-Dn,

అమెరికాలో రష్యనుల పర్యటన

అధికంశాగల అవకాశాలు

వాషింగ్టన్, సెప్టెం 8

వాషింగ్టన్, మాస్కోలలో ప్రకటించబడిన ప్లానులు అమలుపరచ బడినట్లయితే, రష్యన్ గృహనిర్మాణ నిపుణులు అమెరికాలో కొత్తగా పర్యటన జరపడం, ఆ తర్వాత చేలకొలది ఇతర రష్యనులు వారిలాగే అమెరికాను చూచివెళ్ళడం జరుగుతుంది.

ఇటీవలఅమెరికాను తూర్పుతీరం నుంచి ఆ తీరంవరకు 35 రోజులపాటు చూచి వెళ్లడానికి వచ్చిన రష్యన్ వ్యవసాయ నిపుణుల పర్యటన మాదిరిగా ఈ గృహ నిర్మాణ నిపుణుల పర్యటన వుంటుంది.

ఇటువంటియాత్రలు పెద్దఎత్తున జరుగాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇటీవలే ప్రతిపాదించారు. ఈ విధంగా జరగగలదని ఒకరష్యన్ దేశాన్న కార్యాలయం అధికారి ప్రకటించాడు.

అమెరికా గృహనిర్మాణ పారిశ్రామికుల సంఘంవారు ఈ రష్యన్ నిపుణులను ఆహ్వానించారు. ఈ సంఘం వారు రష్యనుల ఖర్చులను భరిస్తారు. వీరికాకుండ అమెరికన్ అధికారులు అనుమతించారు. సోవియట్ ప్రభుత్వం కూడా అనుమతిందగలదని సూచనలు కనుపిస్తున్నాయి.

రష్యనులు ఎక్కువగా అమెరికాలో పర్యటించడం నుంచి కాకాలిక రష్యన్ విదేశాంగమంత్రి వాలేరియన్ జోర్జా, దేశాటనశాఖ అధ్యక్షుడు వ్లాడిమిర్ అంకుడినోవ్‌లు చర్చించారు.

సోవియట్ దేశాటన కార్యాలయంవారు అమెరికాలో బ్యూరోలను నిర్వాటుచేయగలరని, ఈసంవత్సరాంతములోగా 2,000 మంది రష్యనులు అమెరికాకుచూచి రావడానికి అనుమతిస్తామని సోవియట్ అధికారులు ఆగస్టు మాసములో చెప్పారని జూలిన్ ప్రకటనలో పేర్కొనబడింది.

బొంబాయిలోని పోర్చుగీసు పౌరులు

సారాయి సీసాలను కలిగి ఉన్నందుకు 9 గురి అరెస్టు

బొంబాయి, సెప్టెం 7

గోవానుండి వచ్చిన పోర్చుగీసు పౌరులని నమ్మబడే ఒక స్త్రీతో సహా 9 గురు వర్తకులు తమ సారాయిని కలిగివుండి, మత్తుస్థితిలో వున్నందుకు నాకు నిన్న అంధేరీ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుముందు హాజరుపరచ బడినారు.

కాంతాక్రూజ్‌లోని ఒక చక్కని భవనంలోగల ముద్దాయిలను పోలీసు స్టేషనుకు తీసుకొని వస్తుండగా వారు పోర్చుగీసు పాటలు పాడుతూ పోలీసులను ఆశ్చర్యదిగ్భ్రమలకు చేసింది.

ఈ బృందంలోని స్త్రీ మోరియా కోలలో ఆ దుకాణపు యజమానురాలని మిగిలినవారు నగరంలోని వాణిజ్య సంస్థలలో పనిచేస్తున్నారని తెలుస్తున్నది.

ముద్దాయిలు జామీనుపై విడుదల చేయబడ్డారు. వారిని జాగ్రత్తగా కనిపెట్టి వుంచుతున్నారు.

శ్రీ ప్రేమ్‌భాషిణి

హైదరాబాదు, సెప్టెం 8

అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ పాయింట్ సెక్రటరీ ప్రేమ్ భాషిణి సెప్టెంబర్ 10వతేదీన ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడ వారు రెండురోజులు ఉండి పి. ఎస్. పి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులతోను పి. ఎస్- పి. ఇతర ప్రముఖులతోను, రాష్ట్ర పి. ఎస్. పి. వ్యవహారాలు దాని భవిష్యత్తు గూర్చి సంప్రదించగలరు.

షిల్లాంగ్‌లో స్పీకర్ల మహాసభ

నవంబర్ 2 నుండి 4 వరకు

హైదరాబాద్, సెప్టెం 8

షిల్లాంగ్‌లో నవంబర్ 2 నుండి నాలుగువరకు జరుగనున్న అఖిల భారత స్పీకర్ల మహాసభకు హైదరాబాదు అసెంబ్లీ స్పీకర్ శ్రీ. ఎస్. వైద్య, డిప్యూటీస్పీకర్ పంపన్‌గౌడ వెళ్ళగలరని తెలుస్తున్నది.

ఈ మహాసభలో పాల్గొన్న తర్వాత వీరు దామోదరలోయ ప్రాజెక్టు సిందీ ఎరువుల కర్మాగారం తదితర ముఖ్యమయిన స్థలాలను ప్రాజెక్టులను చూడగలరు.

ఆచార్యభావే జన్మదినోత్సవం

సికింద్రాబాద్‌లో ఊరేగింపు, బహిరంగసభ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 8

ఆచార్యవినోబాభావే 61వజన్మదినోత్సవ సందర్భంలో సెప్టెంబర్ 10 వ తేదీసాయంత్రం నాలుగుగంటలకు మహబూబ్ కళాశాల హైస్కూలునుండి ఊరేగింపు తీయబడగలదు. ఇది మహాత్మాగాంధీరోడ్, సుభాష్ రోడ్, మార్కెట్‌స్ట్రీట్, స్వీవన్‌రోడ్, సెకండ్ బజార్ల మీదుగా తిరిగి మహబూబ్ కళాశాలకు చేరగలదు. ఇక్కడముఖ్యమంత్రి రాటకృష్ణారావుగారి అధ్యక్షతన సాయంత్రం 6 గంటలకుబహిరంగ సభ జరుగుతుంది.

(ఎ.ఎన్.ఎస్.)

జాగృతి కథానికల పోటీ

విజయవాడ, సెప్టెంబర్ 7

రాబోవు విజయదశమి సందర్భమున విజయవాడనుండివెలువడు తెలుగు వారపత్రిక "జాగృతి" తరఫున కథానికల పోటీ జరుగనున్నది. పోటీలో అందరూ పాల్గొనవచ్చును. ప్రవేశరుసుము లేదు. గెలుపొందిన కథలకు రు. 50/- రు. 30/- రు. 20/బహుమతులివ్వబడును. ఆకథలు విజయదశమి ప్రత్యేకసంచికలో ప్రకటించబడును. కథలు చేరుటకు ఆఖరుతేదీ 12-10-55. ఇతర వివరములకు "మేనేజరు జాగృతి, బకింగ్‌హాంపేట, విజయవాడ" కు వ్రాయవచ్చును.

శ్రీ బి. రామారావు

ప్రపంచబ్యాంక్ సమావేశంలో పాల్గొనడానికి ప్రయాణం

బొంబాయి, సెప్టెం. 7

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సెప్టెంబరు 12 నుండి ఐదు రోజులపాటు ఇస్తాంబుల్‌లో జరుగనున్న ప్రపంచ బ్యాంక్‌మరియు అంతర్జాతీయ మోనిటరీ ఫండ్ గవర్నర్లు మరియు బోర్డుల వార్షిక సమావేశానికి భారత ప్రతినిధివర్గ నాయకుడు అయిన శ్రీ బి. రామారావు ఇస్తాంబుల్‌కు ప్రయాణ మౌతూ గతరాత్రి విమానంలో పైరో వెళ్ళారు.

అంతర్జాతీయ మోనిటరీ ఫండు మరియు ప్రపంచ బ్యాంక్‌లకు భారతదేశ ప్రత్యామ్నాయ గవర్నరు అయిన శ్రీ రామారావు కాంట్ ప్రతినిధివర్గ సభ్యులైన ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహరూ ఉన్నారు.

సికింద్రాబాద్ కార్పొరేషన్‌కు కుంటభూమి

సికింద్రాబాద్, సెప్టెం 8

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీమతి కె. ఈశ్వరీబాయి ఒక ప్రక్క ఉన చేస్తూ కుంటభూమిని తోటను ఏర్పాటుచేసే ఆశయంతో సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు యివ్వడానికి హైద్రాబాద్ ప్రభుత్వం నమ్మకంచడం పి. మరియుక్యోవార్డు ప్రజలకు సంతోషకరమైనవార్త అని పేర్కొన్నారు.

ఈ ప్రాంతప్రజలు ఆ భూమి పైన కేటు వ్యక్తులకు యిచ్చివేయబడుకుండదని వారు తెలుసుకొన్న నాటినుండి ఆందోళన చేస్తున్నారు- కార్పొరేషన్‌కు స్థానిక స్వపరిపాలనా మంత్రికి రాష్ట్రంలోని యితర ఉన్నతాధికారులకు అనేక రాయబారాలు వెళ్ళినది అని ఆమె పేర్కొన్నారు.

రాజు ఛాంపియన్‌షిప్ వాలీబాల్ టోర్నమెంటు

హైదరాబాద్, సెప్టెంబర్ 7

రాజు ఛాంపియన్‌షిప్ వాలీబాల్ టోర్నమెంటు ఫైనల్‌మ్యాచ్ సెప్టెంబర్ 18 వ తేదీ సాయంత్రం 4-45 గంటలకు పోలీసుమైదానంలో సిటీపోలీస్ టీమ్ మరియు మిలిటరీ గ్రౌండ్‌టీమ్ మధ్య జరుగగలదు.

నగరపోలీస్ కమీషనర్ సి. రంగస్వామి తమ్యూచ్‌కు అధ్యక్షత వహించి బహుమతుల పంచగలరు.

పోలీసుమైదానంలో సెప్టెంబర్ 24 వ తేదీ సాయంత్రం 4-45 గంటలకు సిటీపోలీసు మరియు ఇంటర్ యూనివర్సిటీ టీమ్‌మధ్య రాజాచాలెంజికప్ వాలీబాల్ టోర్నమెంట్ జరుగగలదు.

(ఎ.ఎన్.ఎస్.)

ప్రాచీన భారత విద్యా విధానం

సర్వోత్కృష్టమైనదని

పండిత రాం నిరంజన్ పాండే

హైదరాబాద్, సెప్టెం 8

వివేకవర్ధనీ ఆర్ట్సు అండ్ కామర్స్ కళాశాల యొక్క హిందీ సంఘానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందీ శాఖ ఆచార్యులు పండిత్ రాం నిరంజన్ పాండే ప్రారంభోత్సవంచేస్తూ నలందా, తక్షశిల కాలంలో భారతదేశంలోగల విద్యావిధానమే శ్రేష్ఠమయినదని నేడు ప్రపంచ రాజ్యాలు గుర్తిస్తున్నవని అన్నారు. ప్రస్తుతపు పరీక్షలు మరియు డిగ్రీల విద్యా విధానపు లోపాలను ఆ ప్రాచీనకాలపు విద్యా విధానం సవరింపగలదని వీరు పేర్కొన్నారు. యునైటెడ్ స్టేట్సు మొదలగు అభివృద్ధిపొందిన దేశాలలో ఈవిద్యావిధానాన్ని ప్రవేశపెట్టుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. విద్యార్థులలో సరియైనజిజ్ఞాసానికి అభివృద్ధికి తోడ్పడగలదని విద్య సంపూర్ణమైనది కాజాలదు.

(ఎ. ఎన్. ఎస్)

న్యూయార్క్‌లో ఆస్పత్రుల తగ్గింపు

వ్యాధి పీడితుల కొరత

న్యూయార్క్, సెప్టెం 8

మేలురకం ఔషధాలు తయారీ ఫలితంగాను, ఉత్తమ చికిత్సావిధానాల కారణంగాను అంటువ్యాధులకు చికిత్స చేసే ఆస్పత్రులు న్యూయార్క్‌లో మూసివెయ్యబడుతున్నాయి. ఇప్పటికి 71 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న బెల్లవ్యూ హాస్పిటల్ ఆస్పత్రిని ఈసంవత్సరాంతాన మూసివేయడానికి నిర్ణయమయిందని ఆస్పత్రులకమీషనర్ డా॥ జేసిల్ మెక్లీన్ ప్రకటించాడు. 1954 నవంబరునుంచి ఈవిధంగా మూసివేయబడిన ఆస్పత్రుల ఇదివరకే మూడు వున్నాయి. ఇవి క్షయ ఆస్పత్రులు.

ప॥ బెంగాల్‌లో నేరాలు

ఒక సంవత్సరంలోనే 442 హత్యలు

కలకత్తా, సెప్టెం 8

1953-54 సంవత్సరంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 442 హత్యలు, 707 దోపిడీలు, 996 దొంగతనాలు, 13605 ఇంటి దొంగతనాలు, 431 స్త్రీలకు ఎత్తుకొనిపోవడాలు జరిగినట్లు నిన్న రాష్ట్రశాసనసభలో తెలుప బడినది.

24పరగణాలజిల్లాలో మిగిలినఅన్ని జిల్లాలలోకంటె యెక్కువ నేరాలు జరిగినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ బి-సి- రాయ్ తెలిపారు.

బి.బి. రాజు ట్రాఫీ వాలీబాల్ టోర్నమెంటు

హైదరాబాద్, సెప్టెం 8

హైదరాబాద్ రాష్ట్ర కేంద్ర వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బి-బి-రాజు ట్రాఫీ వాలీబాల్ టోర్నమెంటు త్వరలో జరుగగలదు. ఎంట్రీలు పంపవలసిన ఆఖరుతేదీ సెప్టెంబర్ 18. ప్రవేశరుసుము రు. ఐ-జి 6. ఇంకా ఎక్కువ వివరములు కావలసినవారు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మొయినొద్దీన్‌ను కలువవచ్చును.

(ఎ-ఎన్-ఎన్-)

అంతర్జాతీయ శిశుసంక్షేమ నిధి

ఈ సంవత్సరానికి మొత్తం కోటి డాలర్ల వసూలు

న్యూయార్క్, సెప్టెం 8

ఈ వారంలో అమెరికా అంతర్జాతీయ శిశు సంక్షేమనిధికి 10,83,160 డాలర్లు ఇచ్చింది. ఈ నిధికి అమెరికా ధనం ఇవ్వడం ఈ సంవత్సరంలో ఇది మూడవసారి. ఈ సంవత్సరానికి అమెరికా ఇచ్చేమొత్తం విరాళం 40 లక్షల డాలర్లు అవుతుంది. ఈ నిధికి న్యూఫౌండ్ 2,10,000 డాలర్లు ఇచ్చినదనీ దీనితోకలిపి 1955 సంవత్సరానికి మొత్తం 60 ప్రభుత్వాల విరాళాలు కోటి డాలర్లు అయాయనీ అంతర్జాతీయ శిశుసంక్షేమ నిధివారు ప్రకటించారు.

సెప్టెంబర్ 10వ తేదీపగలు

ఒంటిగంటకు హైదరాబాద్ ప్రభుత్వ విధాన కార్యదర్శి బి-వి-ఆర్ రావు, వివేకవర్ధని కళాశాల, కామర్స్ అసోసియేషన్‌కు ప్రారంభోత్సవంచేస్తారు. (ఎ-ఎన్-ఎస్)

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)
శనివారం, సెప్టెంబర్ 10

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ 7.00 తె-వా 7-15 సింగరాజు సూర్యనారాయణరాజు, 7-45 పాటానాటపాఠ్యాయ: భజన్ గీత్ 8-00 అం.వా 8-15 పి ..వా, 8-30 భజన్, గీత్ 8-45 పాటానాటపాఠ్యాయ: గీత్ 9-00 *ప్రసార సమాప్తి.

మ॥ 12-30 *రాగ రాగిణి (రి) 12-50 మ. వా, 1 00 సింగరాజు సూర్యనారాయణరాజు 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 గీతావళి: ఎన్. కృష్ణమూర్తి 5 45 మధురమణిఅయ్యర్ (రి) 6-00 కన్నడమున కార్యక్రమము 6-30 ఆరతి (రి) 6-40 స్థానిక ప్రకటనలు 6.45 గ్రామసీమ జానపద గీతాలు: ఎన్. కృష్ణమూర్తి 7-00 తె.వా, 7-15 గ్రామసీమ హైదరాబాద్‌లో కాయధాన్యముల పంటలు: జటాణీలు ప్రసంగము వ్యవసాయదారులకుండి ఈ వారపు లేఖ విశేషాలు 7-45 కం.వా, 8-00 మాట్లాడుట 8-15 భజన్ 8-30పాటానాటపాఠ్యాయ: గీత్, భజన 8-45 భజన్, గీత్ 9-00 అం.వా, 9-15 ఉ.వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) శాస్త్రీయ సంగీతము నిసార్ హుసేన్‌ఖాన్ 11-00* ప్రసార సమాప్తి.

వెండి బంగారు ధరలు

నవరాత్రుల రాఘవులు
చంద్రయ్యగారి దుకాణం
సిద్దంబరుబజారు- హైద.
టెలిఫోన్ నెం. 4890

హైదరాబాద్, సెప్టెంబర్ 8

బంగారము-	(మూస) 1తులా	94-10-0
అశోకచిహ్న		94-14-0
నవరత్న-		61-12-0
వెండి-	100 తులాలు	163-8-0
చిల్లర	1 తులా	1-10-6

మీవివాహిత జీవితము సుఖముగా

నున్నదా?

లేకున్న.....

మీరు స్వయముగా ప్రఖ్యాత డాక్టర్ చోహాన్ సలహాలను పొంది సమస్త రోగములనుండి విముక్తి పొందండి. వీరు ఎన్నిరకముల బలహీనతకు (నపుంసకత్వము, యింద్రియ నష్టము, నిద్రాస్థలనము, అతిమూత్రము, మరియు సమస్త క్లిష్ట స్త్రీవ్యాధులు మొదలగు) వాటిని గ్యారంటీగా చికిత్సచేయుదురు.

రహస్య వ్యాధులకు రహస్య చికిత్స

సమయములు: ఉ॥ 8 గం॥ 1 వరకు, సా॥ 4గం॥ 9 గం॥వరకు.

కుల్‌దీప్ మెడికల్ హాల్

వాంపల్లిచమన్ సయీద్యాఖ్యాంగా ఎదుట హైద్రాబాద్.

నేటిరాత్రి నేటిరాత్రి

సంతోషివారి

'హాహాహాహాహూహూ'

Ha Ha Hi Hi Hoo Hoo

Dir. P.L.SANTOSHI.

తా॥ రంజన, రాధాకృష్ణ, మీరాముషరఫ్,

రాయల్ మినర్వా క్రిష్ణ

హైద్రాబాదు: సికింద్రాబాదు, హైద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9 30, Koll

మరియు విజయా టాకీస్ హనుమకొండ.

సిల్వర్ స్క్రీన్స్ రిలీజ్:

ప్రతివారిని ఆకర్షించిన చిత్రం,

5 వ మహత్తర వారం

వినోదా వారి

'కన్యాశుల్కం'

(తెలుగు)

బాబోపుహూర్తు:

ప్యారడైజ్ మార్కండేయ

సికింద్రాబాదు. వరంగల్.

6 వ మహత్తరవారం

సాధనా వారి

'సంతానం'

(తెలుగు)

తారలు:- * సావిత్రి * నాగేశ్వరరావు * యస్.వి. రంగారావు * రేలంగి * శ్రీరంజని * చలం * రమణారెడ్డి * అమర్‌నాథ్,

సాగర్ రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

Cima ఆలిండియా కార్పొరేషన్ రిలీజ్.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను యొక్క సెలవరి సమావేశము కార్పొరేషను హాలులో 1955 సెప్టెంబరు 16 వ తేది శుక్రవారము సా॥ 5-0 గం॥ జరుపబడును. ఈ క్రింది విషయములు చర్చించబడును.

[1] గతసభాచర్య ధ్రువీకరణ.
[2] ప్రశ్నలు,
[3] "లా" కమిటీ తీర్మానము:- వృత్తిపన్ను యొక్క బైలాన్ గురించి.
[4] బ్రాహ్మణవాడిలోని గాంధివాచనాలయపుమేనేజిమెంటు గురించి మునిసిపల్ సెక్రెటరి మెమొరాండం.
[5] స్టాండింగ్ కమిటీ తీర్మానము:- శ్రీ గోపాల కృష్ణయ్య మునిసిపల్ ఇంజనీయరు హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ యొక్క అనర్హతను తొలగించి పనిచేయుటకు ప్రవేశము గురించి.
[6] స్టాండింగ్ కమిటీ తీర్మానము:- శ్రీనయ్యుద్ మంజూర్ హౌస్సెస్ సబ్ ఓవర్‌సీయర్ హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను యొక్క తబాదిలా గురించి.
[7] " " పాత వంతెన తాడికాంపౌండు లోని స్థలము యొక్క కిరాయి చెల్లించుట గురించి.
[8] " " బల్దియా సహకార యూనియన్ వారి కోరికల గురించి.
[9] " " మునిసిపల్ పార్కు, మాలి వెంకట లక్ష్మి కుమార్తె లక్ష్మి యొక్క ఆసాధారణపు సెలవు రోజుల సవరణ గురించి.
[10] " " సహాయనిధి ఇచ్చుటకొఱకు సెక్రెటరి అంజుమన్ తారీఖు ఉర్దూగారి ఉత్తరము గురించి.
[11] " " సుల్తాన్‌బజార్‌లోని అండర్‌గ్రౌండ్ మూత్రశాలలు, స్నానశాలలు మరియు పాయిఖానాల నిర్వహించుటగురించి.
[12] " " జాంబాగ్ రోడ్ పరిసరముల పరిశుభ్రత గురించి.
[13] " " భారతప్రభుత్వపు హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్‌కు పౌరసన్మాన పత్రము సమర్పణకు డబ్బు ఆమోదించుట గురించి.
[14] " " వృత్తిపన్ను యొక్క తాత్కాలిక ఉద్యోగులు దినవేతనము సంపాదించు వారి మార్పు గురించి.
[15] " " హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను యొక్క మార్కెట్లు మరియు కసాయి దుకాణముల స్టాఫ్ యొక్క నియమితశాలము హెచ్చింపుగురించి.
[16] గోవా స్వాతంత్ర్యసమరములో పాల్గొనుటకు ఉత్తరువు కొఱకు శ్రీ బాల్‌రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్ నుండి ఉత్తరము గురించిన చర్చ.
[17] "లా" కమిటీ తీర్మానము:- లేబర్ యూనియన్ ఎన్నిక గురించి.
[18] " " ఎన్నికల నిబంధనలలో సవరణల గురించి.
[19] వర్క్స్ కమిటీ తీర్మానము:- 1955 జూలై నెలకు బిల్డింగ్ పర్మిట్స్ సెక్షన్ పని జాబితా గురించి.
[20] హైవాటర్ సెస్ కమిటీ తీర్మానము:- 1955 జూలై మరియు ఆగస్టు నెలలలో దాని యొక్క పనినిగురించి.

ప్రేమ్‌చంద్
మునిసిపల్ సెక్రెటరి.

7 వ ప్రఖ్యాత వారము.

ఎప్పుడైన యెక్కడైన యేథియేటరులోనైన ఫిలిమిస్తాన్‌వారి చిత్రములు, ఆకర్షణీయముగా యుండును.

'ఆనార్కలి' అద్భుత ఘట్టములలోనిండి హృదయానంద ముగొల్పు చిత్రము.

'నాస్తిక' సంసారిహాలత్ క్యాహోగయుభగవాన్ పాటలోను గాథను చిత్రీకరించియున్నది.

ఫిలిమ్‌స్థాన్ వారి

"మునీంజీ"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్.

దర్శకత్వము:- సుబోధ్ ముఖర్జి.

Trupix. అశోక్ హైద్రాబాద్.

గ్రామ వార్తలు

దుబ్బాక యువజనరాత్రి పాఠశాల

దుబ్బాక, సెప్టెంబర్ 6

సిద్దిపేటతాలూకా దుబ్బాక గ్రామములో యువజనరాత్రిపాఠశాలచక్కర్థ వార్షికోత్సవాలు సెప్టెంబర్ 4,5 తేదీలలో విజయవంతముగా జరిగినవి.

తేది 4-9-55 ఆదివారం సాయంత్రము 6 గంటలకు గ్రంథాలయ మైదానం వార్షికోత్సవ బహిరంగసమావేశము శ్రీ బి.లింగయ్య (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగినది. పాఠశాల కార్యదర్శి శ్రీ రుక్మ బాలరాజుగారు రాత్రిపాఠశాల వర్షమున సాధించిన కార్యక్రమాల నివేదిక విడమరిచిరి. పరీక్షోత్తీర్ణుల కార్యదర్శి శ్రీ శాసోజు లక్ష్మణాచార్యులుగారు 'పరీక్షలనివేదిక'నమర్పించిరి.

ఆంధ్ర సారస్వత పరిషత్తు హిందీ ప్రచారసభ, సంస్కృత ప్రచార సమితి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అధ్యక్షులు బహుమతులనిచ్చిరి.

తేది 5-9-55 సోమవారం రాత్రి 8 గంటలనుండి వినోదకార్య క్రమము ప్రారంభింపబడినది: రాత్రి పాఠశాల అధ్యక్షులు శ్రీ బిల్లాదత్తాత్రేయులుగారు "వయోజనవిద్య వినోదకార్యక్రమము"ల గూర్చి ఉపన్యసించినతరువాత "వికాదశీ ప్రకటన" (సంస్కృత నాటకము) "దమయంతీ" (దిరు నాటిక) ప్రదర్శింపబడి కథాబహుమతి ఇవ్వబడినది.

పెరికెజన మహాసభ

వరంగల్, సెప్టెం 6

హయిద్రాబాదు రాష్ట్రం పెరికె జన సంఘము మహాసభ సందర్భమున జరిపిన ఆటల పోటీల్లో గెల్చినవారికి శ్రీమతి ఆశోకాబాయి (వీరాధ) బహుమతులు పంచినారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీవిఠ్ఠల్ నారాయణ, అర్జనైజర్ శ్రీయులు గొడ్డు ఆచారిగార్ల ప్రసంగములు పంచ జనదర్శనలలో మహాసభ సమాప్తమాయెను.

ఆంధ్రప్రముఖులగా శ్రీ శ్రీరాంరాజ్య భారత రాజ్యాంగ చట్టరీత్యా పెరికె మహాజనుల కేర్పడిన సౌకర్యములు అనుభవించుటకు కుష్ట కేర్పడుచున్న అవాంతరముల తప్పించుకోదగిన విషయము వివరించిరి.

ఆహ్వానసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ముత్తేశ్వర రావుస్వామి, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎ. శంకరయ్య, కె. రాజలింగంగార్లు శ్రీ లక్కర్సు అనయ్య (కోశాధికారి)గారు కూడ మాట్లాడినారు.

బెబ్బులివలస గ్రామనిస్థనికి గాయాలు

కొత్తగూడెం, సెప్టెం 8

గౌండ్లగూడెంకు చెందిన ఒకబాలిక వయస్కునిపై గత వారం బెబ్బులిదాడి తీవ్రంగా గాయపరిచింది. అతనికాలికి ఆసుపత్రిలో చేర్చుకొన్నారు.

అతడు పొలంలో ఉండగా బెబ్బులి అతనిపైదాడి గాయపరిచింది.

ఒక ఆరేండ్ల బాలికపైనుండి గత వారంలో ఆర్-జి-డి బస్ నడచింది. తల గుర్తింపలేనంతగా నలిగిపోయింది. ఈ బాలిక వెంట వస్తున్న మరొక బాలిక కొద్దిపాటిలో తప్పించుకొన్నది.

వరంగల్ కలవ పారిశ్రామికుల సహకార సంఘం

వరంగల్లు, సెప్టెం 6

స్థానిక కలవ పారిశ్రామికుల సహకార సంఘమునకి క్రింది కార్యకర్తలు ఆగస్టు 29వ తేదీన శ్రీసుందర్శన్ (ఆజాజాహీ మిల్లు కార్మిక సంఘాధ్యక్షులు) అధ్యక్షతన జరిగిన సభలో ఎన్నుకోబడిరి.

శ్రీయుతులు ఎం. కృష్ణయ్య (అధ్యక్షులు) ఎ. నర్సనారాయణ (కోశాధికారి) ఎం సోమయ్య (కార్యదర్శి).

హత్యకేసులో 7 సంవత్సరాల కఠిన శిక్ష

నిజామాబాద్, సెప్టెం 8

జిల్లా జరియ సెషన్స్‌జడ్జి ఆర్. హనుమంతరావు సెప్టెంబర్ 6వ తేదీన నాజిమొహిన్ మరియు లక్ష్మణ్ అను వారలకు చెరిసగం సంవత్సరముల కఠిన శిక్షను విధించారు. 1955 జనవరి 16వ తేదీన ఎల్లారెడ్డి తాలూకా గోపాల పేటలోని వర్తకుడు పి. వీరయ్య ను గాయపరచి చంపినారనే నేరం వీరిపై మోపబడి ఉండెను. (ఎ-ఎన్-ఎస్)

ఆసిఫాబాద్ బేసిక్ ట్రయినింగ్ స్కూలు

ఆసిఫాబాద్, సెప్టెం 8

ఆసిఫాబాద్‌లోని బేసిక్ ట్రయినింగ్ స్కూలుఇంతవరకు స్థానికపాఠశాల మిక పాఠశాల బిల్డింగులోని కొంత భాగంలో నిర్వహింప బడుచుండెను. ఇది ఇప్పుడు స్థానికులైన బిల్డింగులోని భాగానికి మార్చబడినది. ఈపాఠశాల హాస్టలు పారంభోత్సవానికి జిల్లాలోని ప్రముఖ అధికారులుపౌరులు అంతా హాజరయినారు. పట్టణ కమేటి అధ్యక్షులు కాశీవిశ్వేశ్వర రావు పికాడ హాస్టలుకు ప్రారంభోత్సవాన్ని చేశారు. ఆసిఫాబాద్ డిప్యూటీ కలెక్టర్ మేజర్ అక్బర్ అలీఖాన్ హాస్టలురీడింగ్ రూమ్‌కు ప్రారంభోత్సవం చేశారు.

గోవాకు వెళ్ళి వచ్చిన సత్యాగ్రహులకు ఘనస్వాగతం

నిజామాబాద్, సెప్టెంబర్ 8

గోవా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తిరిగివచ్చిన 18 మంది సత్యాగ్రహులకు ఇక్కడ రైల్వేస్టేషన్ వద్ద ఘనమైన స్వాగతం ఇవ్వబడినది. పోర్చుగీస్ పోలీసులచేతుల్లో గాయపడిన ఇంకొకసత్యాగ్రహి ప్రస్తుతం బెల్గాం ఆస్పత్రిలో చికిత్సపొందుచున్నాడు. ఇతను కొద్దిరోజుల్లో రాగలడు. (ఎ. ఎన్. ఎస్.)

వినోబా జన్మదినోత్సవ సభ

సాదుల్లనగరం, సెప్టెంబర్

సర్వాపురం సాదుల్లనగరం గ్రామములో సెప్టెంబర్ 4 తేదీన గ్రామకాంగ్రెసు కమేటి ఆధ్వర్యాన ఒకబహిరంగసభ ఏర్పాటు చేయబడినది. శ్రీఐస్సాకంకయ్యగారు అధ్యక్షత వహించిరి. వి. విశ్వనాథం గ్రామకాంగ్రెసు కమేటి అధ్యక్షులు ఆచార్య వినోబాభావే దివ్యచరిత్ర, మరియు భూదానయజ్ఞము చేయబడుచున్న పనులపై ఉపన్యసించిరి. తరువాత గోవాపైన నిరంకుశ ప్రభుత్వ పైఖరిని వివరిస్తూ గోవాపోరాటములో మృతవీరులకు జోహార్లు అర్పించబడినవి. వినోబా జన్మదినోత్సవ సందర్భంలో పరమాన్న రాత్రి పాఠశాల బాలురకు పుస్తకములు, పలకలు, పెన్సిళ్ళు ఇవ్వబడినవి.

సూర్యాపేట సాంఘిక సేవా సమితి

సూర్యాపేట, సెప్టెం 4

గతరాత్రి స్థానిక భారత సాంఘిక సేవా సమితి సభ్యులు శ్రీ జంటూన్ నాట్యబృందమివారు "శ్రీకృష్ణ తులాభారం" నాటకము ప్రదర్శించారు.

స్థానిక తహసిల్దారు శ్రీ లంకా విశ్వనాథంగారు ప్రదర్శన ఏర్పాట్లు కాక ఆర్థిక సేకరణలో అత్యంత కృషిచేసి చాదాపు రు. 1200- నదరు సంస్థనిధి వసూలుచేయగలిగారు. పట్టణ ప్రజలేకాక, తాలూకాలోని ఇతర ప్రజానీకం కూడ అత్యుత్సాహంతో ఈ కార్యక్రమానికి దోహదమిచ్చారు.

శోధన నాలిక నుండి ప్రాణి

సృష్టించడానికి బ్రిటిష్ శాస్త్రజ్ఞుల ప్రయోగాలు

బ్రిస్టల్, సెప్టెం 8

బ్రిటిష్ శాస్త్రజ్ఞులు శోధన నాలికలో ప్రాణిని త్వరలో సృష్టించగలుగవచ్చును. కేంబ్రిడ్జిలోని కేవిండిష్ లేబరేటరీకి చెందిన డా॥ ఎఫ్-హెచ్-క్రిక్ విప్లవాత్మకమైన ఈ విషయాన్ని వెల్లడించారు.

శాస్త్రపురోభివృద్ధికి బ్రిటిష్‌సంఘం ఏర్పాటు చేసిన వృక్ష శాస్త్రజ్ఞులు, భౌతిక శాస్త్రజ్ఞులు, జీవశాస్త్రజ్ఞుల సమావేశ వివరాలను తెలియజేస్తూ జీవకణానికి ప్రాతినిధికగానుండే పదార్థాన్ని తీసుకరచి, దానిలోని వివిధ భాగాలను శుద్ధిచేసి తిరిగి ఒక శోధన నాలికలో వాటినికలిపి ప్రాణినికయారు చేయడానికి ప్రస్తుతం బ్రిటిష్ శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తున్నారని అన్నారు.

వంశపారంపర్యా వచ్చే లక్షణాల విషయమై ఇంతవరకు తెలియకుండా ఉన్న కొన్ని విషయాలు త్వరలో తెలియగలవని మరో శాస్త్రజ్ఞుడు అన్నాడు.

లండన్ విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ ఎం. ఎఫ్. హెచ్. విల్కిన్స్ ఈ విషయాన్ని వివరిస్తూ మోలిక్యూల్ నూక్లియిక్ ఆమ్లం వంశపారంపర్యా వచ్చేలక్షణాలను ఎంతవరకు కంట్రోలు చేస్తుందో యింతవరకు మనకు తెలియదని, ప్రోటీన్, నూక్లియిక్ ఆమ్లంతో మిశ్రితం కావడం దీనికి కారణమని యిప్పటికి మనము భావించాలని అన్నాడు.

ముగ్గురికి ఒళ్ళు తాలుట

మద్రాస్, సెప్టెం 8

మద్రాస్‌లోని చౌకార్‌లో ఒక ఇంటియందు వారువరున్న చావకి నిప్పంటుకొన్నందువల్ల ముగ్గురు కిరసనాలి తీవ్రమైన బొబ్బలు ఎక్కినవి. ఇంకొక ఇద్దరుగృహాలోకి ప్రమాదంలో తగులుకొన్నారు. అగ్ని ప్రమాదానికి గురిఅయినవారిలో తల్లి వయస్సు (25) సంవత్సరాలు పదిహేను సంవత్సరాల కూతురు 14 రోజుల పసిపిల్ల కలదు. వీరంతా చావపైనిదుంచారు. నడిపడం లోనే పెట్టుకొనిన కిరసనాయిలు దీపం వల్ల ఎఱులలో కొన్ని వస్త్రాలకంటుకొని ఈ ప్రమాదం సంభవిల్లినది. (యు. పి. ఐ.)

సీతాఫలమండి గ్రంథాలయం

హైద్రాబాద్, సెప్టెం 8

దిని. 10-9-1955 తేదీన సీతాఫలమండి రీడింగ్‌రూమ్ లైబ్రరీ ప్రథమ వార్షికోత్సవము జరుపబడును. ఈ సమ్మేళనము లైబ్రరీ అవరణమువద్ద సాయంత్రము 5 గంటలకు జరుగును. శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు ఎం.ఎ (ఆనర్సు) అధ్యక్షత వహించెదరు. శ్రీయుతులు సి. నారాయణరెడ్డి గారు, వి. అంజనేయశర్మగారు, చిల్లర భవన్నారాయణగారు, బి. జయరామారావుగారు, జి-యస్ చారిగారు మరియు కార్మిక నాయకులు మునిసిపల్ కౌన్సిలరు బి. మల్లిఖార్జునరావుగారు పాల్గొందురు. కవిసమ్మేళనము అయిన తరువాత హయిద్రాబాద్ సమాచారశాఖ వారిచే వార్తా చిత్రాలు చూపబడును.

ఖానాపూరులో స్థిరాస్తి మూరకంపై పన్ను

హయిద్రాబాద్, సెప్టెం 7

ఖానాపూరు టౌన్ మునిసిపాలిటీ అధికారావరణలోపల ఈ వర్గీకరణ అత్యధికారిదాలో ప్రచురించబడిన నెల రోజుల తరువాతనుండి స్థిరాస్తి మూరకంపై, ఆస్తిపిలువకు 2 శాతం రేటు చొప్పున స్థిరాస్తి మూరకంపన్ను వసూలు చేయబడుతుంది.

గోవా సహాయనిధి

భువనగిరి, సెప్టెంబర్ 8

భువనగిరిలో నుడుస్తా యూనియన్ ఆధ్వర్యాన గోవా సహాయార్థమై భువనగిరి నడుస్తాలు మరియు యితరులచే కూడబెట్టిరాశము అర్పించి గోవావిమోచన నమితికి రు. 53-90 పంపిరి.

రైల్వే పోర్టర్ దుర్మరణం

నిజామాబాద్, సెప్టెం 8

పదు రోజులక్రితం ఇక్కడ ఒక ఇంజను క్రిందపడి రైల్వే పోర్టర్ మరణించాడు. ఈ పోర్టర్ స్టేషనుకు రెండు మైళ్ళ దూరంలో డ్యూటీ పై ఉండెనని తెలుస్తున్నది.

స్థానికవార్తలు

యునైటెడ్‌స్టేట్సు యూనివర్సిటీ థియేటర్స్ గ్రూప్ గుడ్‌విల్ మిస్టర్‌బిట్స్ అను రికార్డుల ద్వారా కూర్చిన కథను సెప్టెంబరు 9 వ తేదీ సాయంత్రం 7 గంటలకు యునైటెడ్ స్టేట్స్ సమాచార గ్రంథాలయ అవరణలో ప్రదర్శిస్తారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయ ఎకనమిక్స్ అధ్యాపకుడు డా॥ జె.ఎం. ఖుస్రో సెప్టెంబరు 10వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు క్రూప్ బజార్‌లోని అఖిల హయిద్రాబాద్ విద్యార్థిసంఘ కార్యాలయంలో, ద్వితీయ పంచవర్షప్రణాళిక ముసాయిదాపై ప్రసంగిస్తారు.

మోటారుబండ్ల యజమానులు వాహనాల పన్నూ, బకాయాలను చెల్లించనట్లయితే వాటిని వెంటనే మునిసిపల్ కమీషనరు కార్యాలయంలో చెల్లించి రసీదులను, క్లియరెన్సు సర్టిఫికెట్లను పొందాలి. అలా చేయనట్లయితే నిబంధనల ప్రకారం వారిపై చర్యతీసికొనబడుతుంది.

హయిస్కూలు విద్యార్థుల జాతీయ యూనియన్, రెడ్డి యువజన సంఘాల ఆధ్వర్యాన 11 వ తేదీ ఉదయం రెడ్డిహాస్టల్‌లోనికి బాణసంచా జరుగును. శ్రీ చుండి జగన్నాథం, నిజాం కాలేజి లెక్చరర్ శ్రీ కులకర్ణి ప్రసంగిస్తారు.

శ్రీ విష్ణు మహాయజ్ఞం 10వ తేదీ నుండి వారం రోజులపాటు ఉదయం 9 నుండి 12 వరకు సాయంత్రం 2 నుండి 5-30 వరకు బేగంబజారులోని శ్రీ సనాతన ధర్మ సభావరణలో జరుగును.

శ్రీనివాసబాలాజీ భవనంలో (లిడ్డిటాకీస్‌వద్ద) శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ సుంబిరాండెయ్యశాస్త్రి భాగవతార్‌గారిచే భక్త రామదాసు హరికథా కాలక్షేపము జరుగును.

చెంచలగూడా, చెన్నకేశవాలయంలో సౌజన్యసేవా సమితి ఆధ్వర్యాన నేటినుండి సోమవారం వరకు శ్రీ కృష్ణజనన మహోత్సవాలు జరుగును. ఉపన్యాసములు, భజనలు, హరికథలు, దేవనదిత్ర ప్రదర్శనలు ఏర్పాటుచేయబడ్డాయి.

ఆచార్య వినోబాభావే జయంతి

హయిద్రాబాద్, సెప్టెం 8

ఆచార్య వినోబాజీ జయంతిరోజు వాలు ఇక్కడ సెప్టెంబరు 4 వ తేదీ నుండి జరుగుచున్నవి.

ఒక కాలినడక యాత్ర ప్రారంభమయినది. అది సెప్టెంబరు 11 వ తేదీ వరకు జరుగును. శ్రీ రఘువీర రావు, కె. సుబ్రహ్మణ్యంనాయుడు, శ్రీ సీతారామయ్య, డా॥ రమణారావు, స్వామీ యోగానంద సరస్వతి, శ్రీ బాబూరావు, వరదరాజులు గారలు తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు.

తాలూకాలోని భూమిలేని ఇతర వర్గదేశాలకంటె ఎక్కువ భూమి యివ్వబడుతుందని వస్తున్నారు. మొదటి రెండురోజులలో 20 ఎకరాల భూమి సేకరించబడింది.

ఈ తాలూకాకు కేటాయించబడిన భూమి 4 వేల ఎకరాలు. ఈమొత్తాన్ని ఆచార్య భావే ఈతాలూకాకు వచ్చేలోగా సేకరిస్తారు.

మాజీ సైనికులపై ఆధార పడినట్టివారికి శిక్షణ

హయిద్రాబాద్, సెప్టెం 7

మాజీ సైనికులపై ఆధారపడినట్టివారు రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థలలోను ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస్థలలోను పార్టుటైమ్, ఫైట్ రైటింగ్ అల్లికపని మొదలగువాటిలో శిక్షణ పొందదలచుకున్నట్లయితే అట్టివారికి యుద్ధానంతర పునర్నిర్మాణ నిధిక్రింద సౌకర్యములుకలవు. పార్టుటైమ్‌లోను ఫైట్ రైటింగ్‌లోను శిక్షణ పొందగోరువారు మెట్రికులేట్లయి వుండవలెను. అంతేగాక రాష్ట్రంలోని ప్రాంతీయ భాషలలో ఏదైనా ఒకదానిలో మంచి పరిజ్ఞానంకలిగివుండవలెను. ఎన్నికచేయబడిన అభ్యర్థులకు ఒక సంవత్సరానికి మించకుండా లేదా శిక్షణ ఇవ్వబడు కాలంవరకు ప్రతినెలా స్టైపెండు ఇవ్వబడుతుంది.

పైవిధానమువల్ల లాభం పొందగోరువారు 29-1955 తేదీలోపల హయిద్రాబాదు దక్కన్ పైప్రాంతాలతో నున్న రీసెటిల్మెంట్ అండ్ ఎంప్లాయిమెంటు ప్రాంతీయ డైరెక్టరుకు వ్రాయవలెను.

మద్రాస్ నగరంలో బస్సు ప్రమాదాలు

మద్రాస్, సెప్టెం 8

గతసాయంత్రం ఒక ప్రయాణీకుల బస్సు డీకొనుటవల్ల 8 సంవత్సరాల బాలుడు మరణించాడు. ఇంకొక పద ముగ్గురికి తీవ్రమయిన గాయాలు తగిలినవి.

ఈ ప్రయాణీకుల బస్సు ఆపిల్లవానిపైనుండి పోయినది. వెంటనే బాలుడు చికిత్సకిపోయినాడు.

ఇదేరోజు మరొక ప్రమాదం జరిగినది. ఒకలారీ బస్సు రెండెడ్లబండికి డీకొన్నది. బండితోలువాడు గాయపడినాడు.

సెంట్రల్ రైల్వే ముఖ్య ప్రకటన

హైద్రాబాదులోని వివిధ ఫ్యాక్టరీలకు చెందిన పాస్సర్సు ఇతర స్టేషన్లనుండి వచ్చి బాలకాలయమునుండి స్టేషనులోపలి ఉన్నందున వాని యజమానులు వెంటనే వాటి పాస్సర్సును పొందవలసినదిగా రైల్వే అధికారవర్గము కోరుచున్నది. అట్లనము జరిగినచో రైల్వే అధికార వర్గము వారికి వానిని భద్రపరచుటలోను, తగినంత వసతి లేకపోవుట వలనను ఇబ్బంది జరుగుచున్నదని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

'ఏ' గ్రేడ్ కోల్ సైట్

కుటుంబములకు మరియు కర్మాగారములకు తగియున్నది.

ఐ, జి: రు. 1- 0-0 కు 9 సేర్లు:
" 2-15-0 " 28 " (హండ్రడ్వెయిటు)
" 5-14-0 " 56 " (హండ్రడ్వెయిటు)

ప్రతిచోట దొరుకును.

ఇదిగో

మీకు ప్రియమైన టామ్‌కో తలనూనె.

ఆకర్షణీయమైన ప్లాస్టిక్ సీసాలలో దొరుకుతోంది!
అదే సాటిలేని నాణ్యము- అదే అధిక పరిమాణ-
అదే తక్కువ ధర.



ఇప్పుడు మీకు యిష్టమైన టామ్‌కో సుగంధిత కొబ్బరి నూనెవదిలిపోకుండా తాంబేరంతరంగల ఆకర్షణీయమైన ప్లాస్టిక్ సీసాలో మీకోసం లభించగలదు. కోనగుచుటకు వీలులేని సీసాలో దొరుకుతోంది. కడుగు మీ వెంట్రుకలు తాజాగా కనుపించే దొరుకుతుంది. ఎల్లప్పుడూ క్రింద రక్షణాత్మక సీలును గమనించండి.

దయచేసి వచ్చే ఎల్లప్పుడు సీసా పక్కన పెట్టులలో దొరుకుతుంది. కేవలం కొనండి.

టాటా ఆయిల్

భారత దేశపు పెట్టుబడితో భారత స్వదేశీ క్రింద, భారత దేశములో తయారవుతున్నది.

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

మెసర్స్ ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్ మేకర్స్ అసోసియేషన్.

అమ్మకమునకు

1. సెకండ్ హ్యాండ్ ఎవరి వేయింగు మిషన్ 1/2 టన్ను.
2. " కార్డుబోర్డు కట్టింగు మిషన్.
3. " ఇంగ్లీషు కేసులు.
4. " వివిధ సైజుల ఛెస్సులు.

ధరలు సాంతముగా విచారించి పరిష్కరించుకొనవచ్చును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.